11th Year Celebrating Anniversary

ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 09 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా గురువారం 20 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 09 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, THU 20 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


- ప్రేమ, సేవకు ప్రతిరూపం సత్యసాయి... బాబాతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం చంద్రబాబు
- పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు
- హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఈ భూమిపై మనం చూసిన దైవ స్వరూపం బాబా అని కొనియాడిన సీఎం
- రూ.100 స్మారక నాణెం, తపాలా బిళ్లను విడుదల చేసిన ప్రధాని, ముఖ్యమంత్రి
- విద్య, వైద్యం, తాగునీటి రంగాల్లో బాబా సేవలను గుర్తు చేసుకున్న చంద్రబాబు



# పుట్టపర్తి పవిత్ర భూమి...
# ఇక్కడ ఏదో మహాత్తు ఉంది

- పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ
- రూ.100 స్మారక నాణెం, తపాలా బిళ్లను విడుదల చేసిన ప్రధాని
- సాయి బోధించిన ప్రేమ, సేవా మార్గం ప్రపంచానికి ఆదర్శమని వ్యాఖ్య

'వోకల్ ఫర్ లోకల్' మంత్రం..
పుట్టపర్తి వేదికగా ప్రధాని మోదీ కీలక పిలుపు

వివరాలు 2లో..



## చెవిరెడ్డి కుటుంబ ఆస్తుల జప్తు...

### ఏపీ ప్రభుత్వం సంచలన ఆదేశాలు

- మద్యం కుంభకోణంలో చెవిరెడ్డి కుటుంబ ఆస్తుల జప్తునకు ఆదేశం
- చెవిరెడ్డి, ఆయన కుమారులు, బంధువుల పేరిట ఉన్న ఆస్తులపై చర్యలు
- రూ. 54.87 కోట్ల నల్లధనం లావాదేవీలు జరిపినట్టు సిట్ గుర్తింపు
- తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని ఆస్తులు జప్తు
- సిట్ విజ్ఞప్తి మేరకు హెూం శాఖ కీలక ఉత్తర్వులు జారీ



పెన్ పవర్ డెస్క్: ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులను జప్తు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చేసిన సిఫార్సులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

వివరాలు 2లో..

## అన్నదాత అభివృద్ధికి పంచసూత్రాలు

- కడప జిల్లాలో 'అన్నదాత సుఖీభవ'
- రెండో విడత నిధులు విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్లు జమ
- వ్యవసాయ రంగ అభివృద్ధికి పంచసూత్ర ప్రణాళిక వెల్లడి
- ప్రకృతి సేద్యం, టెక్నాలజీ వినియోగంపై రైతులకు పిలుపు
- రాయలసీమను పారిశ్రామిక, హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని హామీ





పెన్ పవర్ డెస్క్: రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు, అన్నదాతకు అండగా నిలిచేందుకు తమ ప్రభుత్వం పటిష్టమైన పంచసూత్ర ప్రణాళికతో ముందుకు వెళుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ఐటీ నిపుణులకు ఎంతటి కీర్తిప్రతిష్ఠలు ఉన్నాయో, ఆంధ్రప్రదేశ్ రైతులు

వివరాలు 2లో..



## బీహార్ ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ కుమార్ ఖరారు

- నితీశ్‌ను కూటమి నేతగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు
- పాట్నాలోని గాంధీ మైదానంలో రేపు ప్రమాణ స్వీకారం చేయనున్న నితీశ్
- బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 200కు పైగా స్థానాలు గెలిచిన ఎన్డీయే కూటమి

వివరాలు 2లో..

## ఆత్మాహుతి దాడి అమరత్వం కాదు, ఘోర పాపం



- ఢిల్లీ పేలుళ్ల నిందితుడి వీడియోపై స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ
- ఇస్లాంలో ఆత్మాహుతి, అమాయకుల హత్య నిషిద్ధమని స్పష్టీకరణ
- కొత్త ఉగ్రవాద ముఠాపై కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించిన ఒవైసీ

వివరాలు 2లో..

## ఎన్‌కౌంటర్ భయం ఉన్న మావోయిస్టులు 2026 మార్చి లోపల లొంగిపోండి

### ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్‌చంద్ర

- జియ్యమ్మవలస ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి
- మృతుల్లో కీలక నేతలు ఉన్నట్లు భావిస్తున్నామన్న ఇంటెలిజెన్స్ ఏడీజీ
- ఆపరేషన్ కగార్ ముగింపు లోపల లొంగిపోవాలని పిలుపు

వివరాలు 2లో..



## జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు సిద్ధం

- గ్రేటర్ ఎన్నికలపై జనసేన ఫోకస్
- పోటీకి సిద్ధమన్న గ్రేటర్ హైదరాబాద్ జనసేన అధ్యక్షుడు రాజలింగం
- కూకట్‌పల్లిలో పార్టీ నేతలతో కీలక సమావేశం

పెన్ పవర్ డెస్క్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉందని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజలింగం స్పష్టం చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కేపీహెచ్‌బీలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# ఏపీలో పెద్ద స్కెచ్ వేసిన మావోయిస్టులు.. అందుకే విజయవాడలో మకాం?

ఏపీలో ఒక్కసారిగా మావోయిస్టుల అలజడి భయాందోళనలకు గురిచేస్తోంది. కొన్నేళ్లుగా జాడలేని మావోయిస్టులు భారీ సంఖ్యలో రాష్ట్రానికి రావడం, ప్రధాన నగరాల్లో తలదాచుకోవడంతోపాటు వారి వెంట భారీ ఆయుధ సామగ్రిని గుర్తించడంతో అంతా ఉలికిపాటుకు లోనయ్యారు. ప్రధానంగా అల్లూరి జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్కౌంటరు జరిగిన గంటల వ్యవధిలోనే విజయవాడ, ఏలూరు, కాకినాడ, అమలాపురంలో తలదాచుకున్న 50 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఒక్క విజయవాడ నగరంలోనే 30 మంది పట్టుబడటం చూస్తే.. వారు ఏదో భారీ ప్లాన్ తోనే ఇక్కడికి వచ్చారని పోలీసులు అనుమానిస్తున్నారు.ముఖ్యంగా రాష్ట్రరాజధాని అమరావతి చుట్టుపక్కల ప్రాంతాల్లోనే మావోయిస్టులు మకాం వేయడం సంచలనంగా మారింది. ప్రస్తుతం అధికారికంగా అమరావతి రాజధానిగా ఉన్నప్పటికీ విజయవాడ కేంద్రంగానే మొత్తం రాజకీయం నడుస్తోంది. ఈ నగరంలోనే వీవీఐపీ మూమెంట్ ఎక్కువగా ఉంటుంది. గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతోపాటు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇలా మొత్తం రాజకీయ, అధికార యంత్రాంగం అంతా విజయవాడ మీదుగానే రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో భారీ సంఖ్యలో మావోయిస్టులు విజయవాడలో మాటు వేయడంపై అనేక సందేహాలను వ్యక్తం చేస్తున్నారు.

దండకారణ్యంలో పూర్తిగా దెబ్బతిన్న మావోయిస్టులు రాష్ట్రంలో ఏదైనా దాడి చేసి తమ ఉనికిని చాటుకోవాలనే ఆలోచనతోనే రాష్ట్ర రాజధాని పక్కనే ఉన్న విజయవాడను ఎంచుకున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రధానంగా వీవీఐపీ మూమెంట్ ఎక్కువగా ఉన్న విజయవాడలో మావోయిస్టు అగ్రనేతలు దేవ్ జీ, హిడ్మా అనుచరులు ఉండటంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మావోయిస్టులు పట్టుబడిన న్యూ ఆటోనగర్ పక్కనే ఉన్న పోరంకిలో ఓ కన్వెన్షన్ హాలులో జరిగే కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ వస్తుంటారు. ఈ కారణంగానే మావోయిస్టులు ఆ ప్రాంతాన్ని ఎంచుకున్నారా? అన్న కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నారు.

కాగా, పది రోజుల క్రితం కూలీల ముసుగులో వచ్చిన మావోయిస్టులు న్యూఆటోనగర్ లో ఒక భవనంలోని మూడో అంతస్తును అద్దెకు తీసుకున్నారు. పూర్తిగా కమర్షియల్ కాంప్లెక్స్ అయిన ఆ భవనంలో మావోయిస్టులు అద్దెకు తీసుకున్న ప్లాట్ చుట్టూ షెట్టర్లు మాత్రమే ఉన్నాయి. అలాంటి చోట పది రోజులుగా మాటు వేసిన మావోయిస్టులకు ఉదయం అల్పాహారం నుంచి మధ్యాహ్నం, రాత్రి భోజనాలను ఒక కారులో తెచ్చి ఇచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. పది రోజుల క్రితం భవనంలోకి వెళ్లిన 30 మంది మావోయిస్టులు ఒక్కరు కూడా ఎప్పుడూ బయటకు రాలేదని అంటున్నారు.

కానీ, వారికి రోజూ ఆహారం ఇస్తుండటంతో అనుమానం వచ్చిన స్థానికులు కారు డ్రైవరును ప్రశ్నించారని సమాచారం. కూలి పనులకు వచ్చారని, తమ కంపెనీ ప్రారంభానికి సమయం ఉన్నందున వారికి రోజూ భోజనాలు తెచ్చి ఇస్తున్నట్లు ఆ కారు డ్రైవర్ చెప్పాడని స్థానికులు పోలీసులకు తెలిపారు. న్యూ ఆటోనగర్ ప్రాంతంలో ఇలా కూలి పనుల నిమిత్తం ఇతర ప్రాంతాల నుంచి జనాలు రావడం సహజమే కనుక స్థానికులు వారిని కూలీలుగానే భావించారు. అయితే పోలీసులు అరెస్టు చేసిన తర్వాత న్యూ ఆటోనగర్ ప్రాంత వాసులు ఉలిక్కి పడ్డారు. ఇక వారికి మూడు పూటల ఆహారం సరఫరా చేసింది ఎవరు అన్నది తేలాల్సివుంది. విజయవాడకు చెందిన ఓ మహిళ మావోయిస్టు సానుభూతిపరురాలుగా ఉన్నారని, ఆమె మావోయిస్టులకు ఆహార ఏర్పాట్లు చేసిందని అంటున్నారు. ఆ మహిళ పేరు తెలుసుకోవాలని నగర వాసులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# పుట్టపర్తి పవిత్ర భూమి.. ఇక్కడ ఏదో మహత్తు ఉంది

శ్రీ సత్యసాయి బాబా బోధించిన ప్రేమ, సేవా మార్గాలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో జరిగిన శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రూ.100 స్మారక నాణేన్ని, ప్రత్యేక తపాలా బిళ్లను ఆవిష్కరించారు.హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభలో మోదీ మాట్లాడుతూ.. సత్యసాయి బాబా జీవితం 'వసుధైవ కుటుంబం' అనే భారతీయ భావనకు నిలువుటద్దమని కొనియాడారు. "లవ్ ఆల్, సర్వ్ ఆల్" అనే ఆయన సందేశం అజరామరమని, బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన స్థాపించిన సంస్థలు మానవ సేవే మాధవ సేవ స్ఫూర్తితో సేవలను కొనసాగిస్తున్నాయని ప్రశంసించారు. భుజ్ భూకంపం వంటి విపత్తుల సమయంలో సత్యసాయి సేవాదళ్ అందించిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో 100 గిర్ జాతి ఆవులను పేద కుటుంబాలకు ప్రధాని తన చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'రాష్ట్రీయ గోకుల్ మిషన్' ద్వారా పేదల జీవితాల్లో మార్పు తెస్తున్నామని వివరించారు.

దేశం 'వికసిత్ భారత్' లక్ష్యంతో ముందుకు సాగుతోందని, దీనికి ప్రజా భాగస్వామ్యం అత్యంత కీలకమని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ 'వోకల్ ఫర్ లోకల్' మంత్రాన్ని స్వీకరించి, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని కోరారు. తద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థలు బలపడి 'ఆత్మనిర్భర్ భారత్' సాకారమవుతుందని పేర్కొన్నారు. సత్యసాయి బాబా ప్రేరణతో కరుణ, శాంతి మార్గంలో పయనిస్తూ దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు.

**ప్రేమ, సేవకు ప్రతిరూపం సత్యసాయి... బాబాతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం చంద్రబాబు**

ఈ భూమిపై మనకు తెలిసిన, మనం చూసిన దైవ స్వరూపం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. ప్రేమ, సేవ, శాంతి, పరిష్కారానికి బాబా నిలువెత్తు నిదర్శనమని ఆయన కొనియాడారు. పుట్టపర్తిలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబా సేవలను స్మరించుకుంటూ ప్రధాని రూ.100 విలువైన స్మారక నాణేన్ని, ప్రధాని మోదీతో కలిసి సీఎం చంద్రబాబు స్మారక తపాలా బిళ్లలను విడుదల చేశారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. భగవాన్ నడిచిన ఈ పుణ్యభూమిలో ఆయన శత జయంతి వేడుకలు జరుపుకోవడం అదృష్టమని అన్నారు. "లవ్ ఆల్, సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్" అనేది సత్యసాయి చూపిన మార్గమని, విశ్వశాంతి, సకల జనుల సంతోషం అనే ఉన్నత భావనతో ఆయన జీవించారని గుర్తుచేశారు. "మానవ సేవే మాధవ సేవ" అని కేవలం బోధించడమే కాకుండా, దాన్ని ఆచరించి ఫలితాలు చూపించిన మహనీయుడు బాబా అని పేర్కొన్నారు. ప్రేమ ఒక్కటే మతమని, హృదయం ఒక్కటే భాష అని, మానవత్వమే కులమని చాటిచెప్పారని, ఆయన బోధనలతో నాస్తికులను సైతం ఆధ్యాత్మికత వైపు నడిపించారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల ప్రజలను తన మనోర్శనంతో ప్రభావితం చేశారని అన్నారు.

బాబాతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న చంద్రబాబు, భక్తులను ఆయన ఎంతో ప్రేమగా 'బంగారూ' అని పిలిచే పిలుపు ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. సత్యసాయి ట్రస్ట్ కార్యక్రమాలపై బాబా పలుమార్లు తనతో చర్చించారని నాటి స్మృతులను నెమరువేసుకున్నారు. విలువలతో కూడిన విద్యను 1వ తరగతి నుంచి ఉన్నత విద్య వరకు ఉచితంగా అందించిన ఘనత సత్యసాయిదని అన్నారు. నేడు 102 సత్యసాయి విద్యాలయాల ద్వారా సుమారు 60,000 మంది విద్యార్థులు ఉత్తమ విద్యను పొందుతున్నారని వివరించారు.

అదేవిధంగా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, జనరల్ ఆసుపత్రులు, మొబైల్ క్లినిక్‌ల ద్వారా ప్రతిరోజూ వేలాది మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చడానికి ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టైనా ప్రాజెక్టును పూర్తి చేయాలని బాబా సంకల్పించారని చంద్రబాబు ఓ ముఖ్యమైన విషయాన్ని గుర్తుచేశారు. ఈ విషయం తెలిసిన భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కోట్లాది రూపాయల విరాళాలు ఇచ్చారని, దీంతో రూ.550 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లోని 1600 గ్రామాలకు, 30 లక్షల మందికి పైగా ప్రజలకు తాగునీరు అందిందని వివరించారు.

చెన్నై తాగునీటి పథకం ఆధునికీకరణకు రూ.250 కోట్లు వెచ్చించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భగవాన్ శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని, ఆయన స్ఫూర్తిని, చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చంద్రబాబు పిలుపునిచ్చారు.

**సత్యసాయి ఒక అరుదైన ఆధ్యాత్మిక శక్తి: పవన్ కల్యాణ్**

ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్యసాయి బాబాను 'ప్రపంచానికి వెలుగులిచ్చే అరుదైన ఆధ్యాత్మిక శక్తి'గా అభివర్ణించారు. అనంతపురం జిల్లాలో ఆయన జన్మించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని తెలిపారు. విదేశాల్లో సైతం సత్యసాయికి లక్షలాది మంది భక్తులు ఉండటం గర్వకారణమన్నారు. ప్రభుత్వాలు ఆలోచించకముందే జల్‌జీవన్ మిషన్ తరహాలో సామాన్యులకు తాగునీరు అందించిన మహనీయుడని కొనియాడారు. సచిన్ తెండూల్కర్ వంటి ప్రముఖులతో పాటు ఎందరో ఐఏఎస్ అధికారులు సైతం ఆయన ప్రభావానికి లోనయ్యారని గుర్తుచేశారు. సత్యసాయి బాబా స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# ఎన్‌కౌంటర్ భయం ఉన్న మావోయిస్టులు 2026 మార్చి లోపల లొంగిపోండి

ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టులపై ఎన్‌కౌంటర్లు కొనసాగుతున్నాయి. తాజాగా ఈ ఉదయం అల్లూరి జిల్లాలోని ఏజెన్సీలో ప్రాంతంలో ఉన్న జియ్యమ్మవలసలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మరణించినట్లు ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా ధ్రువీకరించారు. మృతుల్లో కీలక నేతలు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం అందిందని, పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్న నేపథ్యంలో ఆయన కీలక ప్రకటన చేశారు.మావోయిస్టులు లొంగిపోవడానికి వస్తే స్వాగతిస్తామని మహేశ్ చంద్ర లడ్డా స్పష్టం చేశారు. "ఆపరేషన్ కగార్"ను 2026 మార్చి నాటికి ముగిస్తామని, ఈలోగా ఎన్‌కౌంటర్ భయం ఉన్నవారు మీడియా ద్వారా అయినా లొంగిపోవచ్చని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 50 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశామని, లొంగిపోయిన వారిలో ఎవరినీ ఎన్‌కౌంటర్ చేయలేదని భరోసా ఇచ్చారు. ఇంకా ఎవరైనా మావోయిస్టులు ఉంటే పోలీసుల ఎదుట లొంగిపోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఇదిలా ఉండగా, నిన్న రంపచోడవరంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టుల మృతదేహాలు ప్రస్తుతం

అక్కడి ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్నాయి. కాకినాడ, విశాఖపట్నం నుంచి ఫోరెన్సిక్ బృందాలు పోస్టుమార్టం నిర్వహించనున్నాయని, అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రి వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు.

# అన్నదాత అభివృద్ధికి పంచసూత్రాలు

- మొదటి పేజీ తరువాయి

కూడా అదే స్థాయిలో గుర్తింపు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో నిర్వహించిన 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బటన్ నొక్కి 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.7 వేల చొప్పున మొత్తం రూ.3,135 కోట్లను జమ చేశారు. అనంతరం 'రచ్చబండ' కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజావేదిక నుంచి ప్రజలను ఉద్దేశించి సీఎం మాట్లాడుతూ.. "రైతు సంక్షేమమే మా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా, ఇచ్చిన మాటకు కట్టుబడి నిధులు విడుదల చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకంలో భాగంగా ఈ ఏడాది ఆగస్టులో తొలి విడతగా రూ.3,175 కోట్లు జమ చేశాం. ఇప్పుడు రెండో విడతతో కలిపి మొత్తం రూ.6,310 కోట్లను అన్నదాతలకు అందించాం. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా విధ్వంసానికి గురైంది. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. రైతు సంక్షేమంపై మా చిత్తశుద్ధికి ఈ నిధుల విడుదలే నిదర్శనం" అని చంద్రబాబు అన్నారు.

**పంచ సూత్రాలతో వ్యవసాయ ప్రగతి**

వ్యవసాయ రంగం అభివృద్ధికి తన ప్రభుత్వం ఐదు కీలక సూత్రాలతో పనిచేస్తోందని చంద్రబాబు వివరించారు. "నీటి భద్రత, ప్రకృతి సేద్యం, టెక్నాలజీ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ సహాయం అనే పంచ సూత్రాలతో రైతే రాజుగా ఉండే రాష్ట్రాన్ని నిర్మిస్తాం," అని తెలిపారు.

1. నీటి భద్రత: "నీరు సమృద్ధిగా ఉన్నచోటే అభివృద్ధి సాధ్యం. రాయలసీమ కష్టాలు నాకు తెలుసు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చి ప్రతి ఎకరాకు నీరివ్వాలన్నదే నా సంకల్పం. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు, హంద్రీనీవా ద్వారా రాయలసీమకు నీరందించాం. సముద్రంలోకి వృథాగా పోయే గోదావరి జలాలను సీమకు తరలించి జలాశయాలు నింపాం. భూగర్భ జలాలు పెంచడం వల్ల ఒకప్పుడు 100 అడుగుల లోతులో ఉన్న నీరు, ఇప్పుడు 7.3 మీటర్లకే అందుబాటులోకి వచ్చింది. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్లు ఉండటం వల్లే ఇది సాధ్యమైంది" అని సీఎం వివరించారు.2. ప్రకృతి సేద్యం: "ప్రపంచవ్యాప్తంగా ఆర్గానిక్ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది. రైతులు రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించి ప్రకృతి సేద్యం వైపు మళ్లాలి. రాష్ట్రంలో ఇప్పటికే 12 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం జరుగుతుండగా, మరో 6 లక్షల ఎకరాలను దీని పరిధిలోకి తెస్తున్నాం. దేశంలోనే 18 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేసే ఏకైక రాష్ట్రంగా ఏపీ నిలవబోతోంది. పంజాబ్‌లో అధిక ఎరువుల వాడకంతో ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఆ పరిస్థితి మనకు రాకూడదు" అని హితవు పలికారు. 3. టెక్నాలజీ వినియోగం (అగ్రిటెక్): "సాగులో డ్రోన్లు, శాటిలైట్ల వినియోగాన్ని పెంచుతాం. రాయలసీమలో డ్రోన్, స్పేస్ సిటీలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా భూసార పరీక్షలు,

వాతావరణ మార్పులు, పంటల డిమాండ్ వంటి వివరాలను రైతులకు అందిస్తాం. టెక్నాలజీతో పెట్టుబడి వ్యయం తగ్గుతుంది, ఆదాయం పెరుగుతుంది. డ్రిప్ ఇరిగేషన్‌కు ఎస్సీ, ఎస్టీలకు 100%, రాయలసీమ-ప్రకాశం జిల్లాల్లో 90%, కోస్తాలో 70% సబ్సిడీని పునరుద్ధరించాం" అని తెలిపారు.

4. ఫుడ్ ప్రాసెసింగ్: "రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తున్నాం. సీఐఐ సదస్సులో రూ.13 వేల కోట్ల పెట్టుబడులతో 38 పరిశ్రమలకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా, కోస్తాను ఆక్వా హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. అరకు కాఫీ నుంచి కోనసీమ కొబ్బరి వరకు అన్ని ఉత్పత్తులకు ప్రపంచస్థాయి గుర్తింపు తెస్తాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

5. ప్రభుత్వ సహాయం: "విపత్తులు సంభవించినప్పుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా రైతులను ఆదుకుంటాం. కూటమి ప్రభుత్వం వచ్చాక విపత్తుల నష్టపరిహారంగా రూ.310 కోట్లు చెల్లించాం. మొంథా తుఫాను నష్టపరిహారాన్ని కూడా త్వరలోనే అందిస్తాం. రూ.15,955 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోనే డబ్బులు చెల్లిస్తున్నాం" అని తెలిపారు.

**అభివృద్ధి, సంక్షేమం జోడెద్దు**

"గత ఐదేళ్ల విధ్వంస పాలనకు చరమగీతం పాడి ప్రజలకు స్వేచ్ఛనిచ్చాం. తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలతో పాటు, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం. రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో రాష్ట్ర పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చెవిరెడ్డి కుటుంబ ఆస్తుల జప్తు...

- మొదటి పేజీ తరువాయి

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు ఆయన కుమారులు మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి, కేవీఎస్ ఇన్‌ఫ్రా ఎండీ చెవిరెడ్డి లక్ష్మి పేరిట ఉన్న చర, స్థిరాస్తులన్నింటినీ జప్తు చేయాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని భూములు, ఇతర ఆస్తులు ఈ జాబితాలో ఉన్నాయి. మద్యం కుంభకోణం ద్వారా చెవిరెడ్డి కుటుంబం అక్రమ మార్గాల్లో భారీగా ఆస్తులు కూడబెట్టిందని సిట్ తన విచారణలో గుర్తించింది.సుమారు రూ. 54.87 కోట్ల నల్లధనాన్ని అధికార అండతో భూ లావాదేవీల ద్వారా మళ్లించినట్టు సిట్ నిర్ధారించింది. ఈ మేరకు సిట్ చేసిన విజ్ఞప్తి ఆధారంగా హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ అవినీతి నిరోధక చట్టం కింద ఈ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి చర్యలు చేపట్టాలని డీజీపీని ప్రభుత్వం ఆదేశించింది.

## జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు సిద్ధం

- మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై నాయకులు దృష్టి సారించాలన్నారు. కార్యకర్తల సమీకరణ ద్వారా పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలను ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్, వీర మహిళ చైర్మన్ కావ్య, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మాహుతి దాడి అమరత్వం కాదు, ఘోర పాపం

ఆత్మాహుతి దాడిని "అమరత్వం"గా అభివర్ణిస్తూ ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ ఉన్-నబీ చేసిన వ్యాఖ్యలను ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఇస్లాంలో ఆత్మాహుతి (ఆత్మహత్య) 'హరామ్' (నిషిద్ధం) అని, అమాయకులను చంపడం ఘోరమైన పాపమని ఆయన స్పష్టం చేశారు. ఇది ఉగ్రవాదమే తప్ప మరేమీ కాదని తేల్చి చెప్పారు.ఈ మేరకు ఒవైసీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ నబీ ఆత్మాహుతి దాడిని సమర్థిస్తున్న పాత వీడియో ఒకటి ప్రచారంలో ఉంది. ఇస్లాంలో ఆత్మహత్య నిషిద్ధం, అమాయకులను చంపడం మహా పాపం. ఇవి దేశ చట్టాలకు కూడా విరుద్ధం. దీన్ని తప్పుగా అర్థం చేసుకోవడానికి ఏమీ లేదు. ఇది కచ్చితంగా ఉగ్రవాదమే" అని పేర్కొన్నారు.అదే సమయంలో, దేశ రాజధాని సమీపంలో భారీగా పేలుడు పదార్థాలు దొరకడం, కొత్త ఉగ్రవాద ముఠా వెలుగు చూడటంపై ఒవైసీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "గత ఆరు నెలల్లో కశ్మీర్‌లో స్థానికంగా ఎవరూ ఉగ్రవాద సంస్థల్లో చేరలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటుకు హామీ ఇచ్చారు. మరి ఈ ముఠా ఎక్కడి నుంచి వచ్చింది? ఈ వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారు?" అని నిలదీశారు.ఇటీవల వైరల్ అయిన వీడియోలో, వృత్తిరీత్యా డాక్టర్ అయిన ఉమర్, ఆత్మాహుతి దాడిని 'షహీద్ ఆపరేషన్' (అమరవీరుల చర్య)గా అభివర్ణించాడు. అయితే, అతని వాదనను పలువురు ముస్లిం ప్రముఖులు కూడా ఖండిస్తున్నారు. జమ్మూకశ్మీర్ విద్యార్థి సంఘం జాతీయ కన్వీనర్ నాసిర్ ఖుహెమీ మాట్లాడుతూ.. "ఇస్లాంలో ఆత్మహత్యే హరామ్ అయినప్పుడు, ఆత్మాహుతి దాడి అంతకంటే పెద్ద పాపం. ఇస్లామిక్ బోధనలు ఎట్టి పరిస్థితుల్లోనూ పౌరులను లక్ష్యంగా చేసుకోవడానికి అనుమతించవు" అని స్పష్టం చేశారు.

# బీహార్ ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ కుమార్ ఖరారు

ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా నితీశ్ కుమార్ ఎన్నికయ్యారు. ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు నితీశ్‌ను కూటమి నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరికాసేపట్లో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన లేఖ సమర్పించనున్నారు. నితీశ్ కుమార్ రేపు పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. పాట్నాలోని గాంధీ మైదానంలో ఆయన ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరగనుంది.ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 200కు పైగా స్థానాల్లో విజయం సాధించింది. ఎన్డీయే కూటమిలో భాగమైన బీజేపీ 89 స్థానాల్లో, జేడీయూ 85 స్థానాల్లో, ఎల్జేపీ (పాశ్వాన్) 19 స్థానాల్లో గెలుపొందాయి. ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ ఈ ఎన్నికల్లో పరాజయం పాలైంది. జేడీయూ 25 స్థానాల్లో గెలుపొంది ప్రతిపక్ష హోదాను నిలబెట్టుకుంది.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు తలపా దామోదరం రెడ్డి



**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 19** :భారతరత్న, భారతదేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతన, తిరుపతి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి,కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని, సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు.డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ గరీబ్ హఠావో రోటీ, మకాన్, కపడ. అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు, అదేవిధంగా అంటరానితనం రూపుమాపి హరిజన,గిరిజన, బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ గృహాలు పేరిట పక్కా గృహాలు నిర్మించి ఇచ్చిన ఏకైక గొప్ప మహనీయురాలని ఆయన కొనియాడారు.శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే భారతదేశ తొలి మహిళా ప్రధానిగా, భారతరత్న పొందిన తొలి మహిళగా భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినటువంటి ముఖ్యనేత, దేశంలో పేదరిక నిర్మూలన కొరకు 20 సూత్రాల పథకం అమలు చేసిన ఏకైక వ్యక్తి, బ్యాంకులను జాతీయ చేసి దేశ ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టిన గొప్ప నాయకురాలు, దేశంలోని ఆనాడు ఉన్నటువంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం కనుగొన్న ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్ ,చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త ఐరాల లోకేష్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు శివశంకర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, కృష్ణమూర్తి, నరేంద్రబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు మూసీనా బేగం, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల స్వీయ రక్షణకు శక్తీ యాప్ కీలకం




**శ్రీకాళహస్తి, పెన్ పవర్ నవంబర్ 19** :మహిళా సంరక్షణ కార్యదర్శి ఆధ్వర్యంలో బహదూర్ పేట సచివాలయం అలాగే పోలీస్ కోటర్స్ 4, 5, 7, 8వ వార్డుల్లో 'శక్తీ యాప్' పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసు సులోచన, శ్రీహిత బృందం పాల్గొని స్థానిక మహిళలకు శక్తీ యాప్ వినియోగం, అత్యవసర సమయాల్లో ఎలా ఉపయోగపడుతుందో, అందుబాటులో ఉండే భద్రతా సేవలను వివరించారు.మహిళల రక్షణ, వెంటనే స్పందించే పోలీస్ సేవలు, %ూూ% ఫీచర్ వంటి అంశాలపై ప్రత్యేకంగా మహిళలకు ప్రత్యక్ష ప్రదర్శనతో అవగాహన కల్పించారు.సమాజంలో మహిళల భద్రతకు శక్తీ యాప్ ఎంత ముఖ్యమో సిబ్బంది వివరించడం స్థానిక మహిళల్లో మంచి స్పందన పొందింది.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**తిరుపతి/పెన్ పవర్ /నవంబర్/19**

తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 108వ జయంతిని పురస్కరించుకుని తిరుపతిలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద రాజీవ్ గాంధీ విగ్రహం ముందు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాలగురవం బాబు మాట్లాడుతూ

భారతదేశ మొట్టమొదటి తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ తన తండ్రి జవహర్లాల్ నెహ్రూ ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని ప్రగతిపథం పైపు నడిపీ అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. స్వాతంత్ర ఉద్యమ కాలంలో తన తండ్రి నెహ్రూ ఆశయాలకు అనుగుణంగా దేశ ప్రజలలో స్వాతంత్ర కాంక్షను రగల్చడానికి కృషి చేశారన్నారు. తన చిన్నతనం నుంచి దేశభక్తి నరనరానా నింపుకున్న ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు. దేశంకోసం తన సర్వశ్వాన్ని దారపోసిందని చెప్పారు. దేశ మహిళా శక్తికి, ధైర్య సాహసాలకు ఆమె ప్రతీకని కొనియాడారు.

తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ అత్యంత ప్రతిభావంతమైన మహిళగా దేశ ప్రధానిగా శ్రీ ఇందిరా గాంధీ గారు చరిత్రపుటల్లో నిలిచిపోయారని చెప్పారు. దేశంలో పేదరికం, దారిద్ర నిర్మూలనకు ఆమె తీసుకున్న సంచలన నిర్ణయాలు నేటి



పాలకులకు మార్గదర్శకంగా ఉన్నాయని వివరించారు. బ్యాంకుల జాతీయం చేసి పేదవారికి అందుబాటులోకి తెచ్చారని వివరించారు. మహిళా శక్తికి మారుపేరుగా నిలిచిన మాజీ ప్రధాని ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు.పిసిసి ఉపాధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రిగా మంత్రిగా ఆమె చేసిన సేవలు మర్చిపోలేనివని చెప్పారు. రాజాభరణాల రద్దు, 20 సూత్రాల కార్యక్రమంతో దేశ పురోభివృద్ధికి పాటుపడ్డారని తెలిపారు. తాను ఏ పదవిలో ఉన్నా ఎంతో అంకితభావంతో ప్రజాసేవతో పని చేశారని ఆమె ఆలోచనలను పుణికిపుచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ నేడు భారతదేశ రాజ్యాంగ పరిరక్షణకు దేశ భద్రతకు పోరాడుతున్నారని అన్నారు. ఆయనకు నేటి యువత అండగా నిలవాలని పిలుపు నిచ్చారు.పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ దేశ ప్రగతికి, నరుపేదల అభ్యున్నతికి ఇందిమ్మ ఎంతో కృషి చేశారని తెలిపారు. స్వాతంత్రోద్యమంలో తన తండ్రిని బ్రిటిష్ వారు అరెస్టు చేసి జైల్లో పెట్టినప్పుడు వానర సేన పేరుతో పిల్లలను ఏకం చేసి తనదైన శైలిలో ఉద్యమాన్ని నడిపించిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ తలపా దామోదర రెడ్డి, చంద్రగిరి ఇన్చార్జ్ ఐరాల లోకేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి కళందర్, ఎస్సీ భాగం రాష్ట్ర కార్యదర్శి చిత్తూరు శివశంకర్, ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్, యన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి నగర పార్టీ ప్రధాన కార్యదర్శి కానూరి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు పాలమండల్ శివకుమార్, ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ బోయన నరేంద్ర, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు మునీనాబేగం తదితరులు పాల్గొన్నారు

# అంతర్రాష్ట్ర సైబర్ మోసగాళ్ల ముఠాను అరెస్ట్ చేసిన తిరుపతి జిల్లా పోలీసులు

- డిజిటల్ అరెస్టు ముసుగులో అమాయకులను మోసం చేస్తున్న అంతర్రాష్ట్ర సైబర మోసగాళ్ల ముఠాను అరెస్ట్ చేసిన తిరుపతి జిల్లా పోలీసులు.
- మొత్తం 8 మంది ముద్దాయిల అరెస్ట్.
- 8 మొబైల్ ఫోన్ల స్వాధీనం.
- ఇద్దరి జాయింట్ అకౌంట్‌లో నగదు ఫ్రీజ్.
- ఏ ప్రభుత్వ దర్యాప్తు సంస్థా వీడియో కాల్ ద్వారా అరెస్టు చేయదు.
- సీనియర్ సిటిజెన్ ని లక్ష్యంగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారు

**తిరుపతి/పెన్ పవర్/నవంబర్ 19**:తిరుపతి జిల్లాలో డిజిటల్ అరెస్టు ముసుగులో కోట్ల రూపాయలు దోచుకుంటున్న సైబర్ మోసగాళ్ల గుట్టు రట్టు చేసి, మొత్తం ఎనిమిది మంది ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., పత్రికాము కంగా ఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ముద్దాయిల వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఇద్దరు ముద్దాయిల జాయింట్ బ్యాంక్ అకౌంట్‌లో ఉన్న బాధితుడి రూ.2.5 లక్షల నగదును ఫ్రీజ్ చేసినట్లు వెల్లడించారు. అరెస్టైన ముద్దాయిలలో అనంతపూరు జిల్లాకు చెందిన దన్డే క్రాంతి కుమార్, నిమ్మల పవన్ కుమార్, హైదరాబాద్‌కు చెందిన మానే కోటి బాబు, రాజమండ్రి ప్రాంతానికి చెందిన పరపాల శ్రీనివాస్, బళ్లారి జిల్లాకు చెందిన మరకట్టు చంద్రశేఖర్ రెడ్డి, కొడేలా శివశంకర్, నగారిధన్ ప్రశాంత్ రెడ్డి మరియు హైదరాబాద్‌కు చెందిన గుండవేని గౌతమ్ ఉన్నారు అని తెలిపారు.ఈ కేసులో తిరుపతి నగరానికి చెందిన 65



ఏళ్ల సీనియర్ సిటిజన్‌ను లక్ష్యంగా చేసుకుని, తెలియని వ్యక్తులు WhatsApp కాల్ చేసి "ముంబై CBI అధికారులు"గా తమను పరిచయం చేసుకుని, రూ.583 కోట్ల మనీ లాండరింగ్ కేసులో అతని పేరు ఉందని చెప్పి భయపెట్టారు. WhatsApp వీడియో కాల్ ద్వారా విచారణ చేస్తామని నమ్మబలికి, అతని బ్యాంక్ అకౌంట్ నుంచి వివిధ ఖాతాలకు డబ్బు పంపాలని ఒత్తిడి చేసి మోసం చేశారు. ఈ విధంగా బాధితుడి నుంచి మొత్తం రూ.80 లక్షలను వివిధ రాష్ట్రాల్లోని మ్యూల్ ఖాతాల్లో జమ చేయించుకున్నారు. బాధితుడు మోసగాళ్లు స్పందించకపోవడంతో, సైబర్ నేరం జరిగినట్లు గ్రహించి తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించరన్నారు.

SDPO తిరుపతి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటుచేసి దర్యాప్తు చేపట్టగా, బాధితుడి ఖాతా నుంచి ముందుగా రెండు మ్యూల్ అకౌంట్లకు, అక్కడి నుంచి 14 రాష్ట్రాలలోని ఇతర ఖాతాలకు, చివరికి గేమింగ్ యాప్ వినియోగదారుల ఖాతాలకు నిధులు చేరినట్లు బయటపడింది. విచారణలో ప్రధాన నిందితుడు కోటి బాబుకు Telegram ద్వారా Haryanaలోని డానియల్, చైనాకు చెందిన TEON, ఇంకా '»Dµµ పేర్లతో ఉన్న విదేశీ నెట్వర్క్‌తో సంబంధాలు ఉన్నట్లు తెలిసింది. కోటిబాబు జనవరి 2024లో కంబోడియాకు వెళ్లి 24 రోజుల పాటు అక్కడ సైబర్ మోసగాళ్ల నెట్వర్క్‌తో కలిసి పనిచేసి తిరిగి వచ్చి, శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, శివశంకర్, ప్రశాంత్ రెడ్డి, గౌతమ్ లాంటి వ్యక్తుల ద్వారా భారీ సంఖ్యలో మ్యూల్ ఖాతాలను సేకరించేవాడని నిర్ధారించి. ఆ అకౌంట్ల వివరాలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సాక్ష్యాలు అన్నీ Telegram ద్వారా విదేశాలకు పంపిస్తూ, ప్రతి లావాదేవీపై కమిషన్ పొందేవారని విచారణలో తేలిందని అన్నారు.

అదేవిధంగా, క్రాంతి కుమార్ మరియు పవన్ కుమార్‌లు DKK Film Distributors పేరుతో తప్పుడు పత్రాలతో జాయింట్ కరెంట్ అకౌంట్ ఓపెన్ చేసి, ఆ ఖాతాలోకి ఈ కేసుకు సంబంధించిన రూ.30 లక్షలు జమై, ఆ తరువాత మొత్తం విదేశీ సైబర్ నెట్వర్క్‌కు ట్రాన్స్‌ఫర్ అయినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ ఖాతా మరో కొన్ని కేసుల్లో కూడా వినియోగించబడినట్లు బయటపడడంతో, వాటిపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. అదనంగా, ఈ అకౌంట్ తెరవడంలో సంబంధిత బ్యాంక్ ఉద్యోగుల ప్రమేయం ఉందా అనేది కూడా విచారిస్తున్నారు. ఈ కేసులో కీలక నిందితుడు మోహమూద్ (యూసఫ్ గూడ, హైదరాబాద్) అరెస్టు కోసం ప్రత్యేక బృందాలు ప్రయత్నిస్తున్నాయి అనీ తెలిపారు."నీ అకౌంట్‌లో డబ్బు ట్రాన్స్ఫర్ చేస్తే కమిషన్ ఇస్తాం", KYC |Ÿ+|ŸÚ—monthly income వస్తుంది", "కొత్త కరెంట్ అకౌంట్ ఓపెన్ చేస్తే జీతం వస్తుంది" వంటి ప్రలోభాలు పూర్తిగా సైబర్ నేరగాళ్ల పద్ధతులు మాత్రమేనని స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమ లావాదేవీల్లో మీ బ్యాంక్ అకౌంట్‌ను వినియోగించడానికి ఇవ్వడం, సైబర్ నేరానికి సహకరించినట్టే అవుతుందని, అకౌంట్ బ్లాక్ అవ్వడమే కాకుండా IPC మరియు IT చట్టాల కింద కేసులు నమోదయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇటీవల దేశవ్యాప్తంగా డిజిటల్ అరెస్టు మోసాలు విస్తరించాయి కాబట్టి, తెలియని నంబర్ల నుంచి వీడియో కాల్స్ వచ్చినప్పుడు స్పందించవద్దని, ఏ ప్రభుత్వ దర్యాప్తు సంస్థ వీడియో కాల్ ద్వారా అరెస్టు చేయదని ఆయన మరోసారి గుర్తుచేశారు.ఏదైనా అనుమానాస్పద పరిస్థితి గమనించిన సందర్భంలో వెంటనే సైబర్ టోల్ ఫ్రీ 1930, ఎమర్జెన్సీ నెంబర్ 112 లేదా తిరుపతి పోలీస్ వాట్సాప్ 80999 99977 ద్వారా సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన SDPO తిరుపతి, భక్తవచలం, ఈస్ట్ సీఐ శ్రీనివాసులు, సైబర్ క్రైమ్ సీఐ వినోద్ కుమార్, ఈస్ట్ ఎస్ఐ హేమాద్రి మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# అన్నదాతలకు ఆర్థిక భరోసా అన్నదాత సుఖీభవ పథకం

" ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ "



**పెళ్లకూరు,పెన్ పవర్, నవంబర్ 19** అన్నదాతలకు ఆర్థిక భరోసా అన్నదాత సుఖీభవ పథకం అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు.?సూళ్లూరుపేట నియోజకవర్గంలోని రైతులకు పెట్టుబడి సహాయం అందించే కార్యక్రమాన్ని నాయుడుపేటలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు.?భారత ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం కింద 2,000 మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం కింద 5,000 మొత్తం ఒక్కో రైతుకు 7,000 పెట్టుబడి కింద ఆర్థిక అందుతుంది.?సూళ్లూరుపేట నియోజకవర్గంలోని 26,526 మంది రైతులకు 18 కోట్లు నిధులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ అవుతాయని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నాయనికూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని సూళ్లూరుపేట రైతుల కోసం అన్ని విధాలుగా పనిచేస్తూనే ఉంటానని పేర్కొన్నారు.రైతులకు ఆర్థిక భరోసా ఇస్తూ యూరియా కొరత ఎక్కడా రానివ్వమని తెలిపారు.పై కార్యక్రమంలో ఆర్డీవో జేడీ అగ్రికల్చర్, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతు లు పాల్గొన్నారు.

# ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా బాలల హక్కుల వారోత్సవాలు






**శ్రీకాళహస్తి,,పెన్ పవర్,నవంబర్ 19 :**

సార్వత్రిక బాలల హక్కుల ఒప్పందం (యు ఎన్ సి ఆర్ సి) వారోత్సవాలు, ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో 19-11-2025 న బీ.వి.పురం జెడ్.పీ. హై స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం ు బాలల రక్షణ, బాలల భాగస్వామ్యం మరియు బాలల హక్కులపై సమాజంలో అవగాహన పెంపుదల.నవంబర్ 14 నుంచి 20 వరకు అవగాహన ర్యాలీలు, విద్యాలయాల్లో సెన్సిటైజేషన్ సెషన్లు, చైల్డ్ ఫ్రెండ్లీ మీటింగ్స్, పోస్టర్ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అలాగే బాల్య వివాహాలు, బాల కార్మికులు, అక్రమ రవాణా, విద్య హక్కు, బాలల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ కె. నారాయణ యు.ఎన్.సి.ఆర్.సి. ఒప్పందం మరియు బాలల హక్కుల గురించి వివరించారు. బాల్యం అమూల్యమైందని, ఉన్నతమైన విలువలు, గొప్ప లక్ష్యాలు,

క్రమశిక్షణతో పిల్లలు తమ గురువుల మార్గదర్శకత్వంలో ముందుకు సాగాలని చెప్పారు. తనకు బోధించిన గురువులను ఈ సందర్భంలో స్మరించుకున్నారు.

పాఠశాల హెడ్ మిస్ట్రెస్ శ్రీమతి సునీత మాట్లాడుతూ, "హక్కులు ఉన్నట్టే పిల్లలు తమ బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలి. బాగా చదివి

పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలి" అని తెలిపారు.

తరువాత వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేసి, బాలల హక్కులపై ఒక పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ప్రగతి సంస్థ సిబ్బంది పి. చంద్రశేఖర్, సి. రామచంద్రయ్యతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాల అభివృద్ధి సాధ్యం



**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 19**,మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాల అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాలుగా తీర్చిదిద్దే ప్రపంచ ఏ.ఎమ్.ఆర్ అవగాహన వారోత్సవాలు ఈనెల 18నుండీ 24వతేది వరకూ నిర్వహిస్తారన్నారు.ఇందులో భాగంగా బుధవారం మహిళలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి పట్టణములోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను ఆయన సందర్శించారు. సందర్శించడము జరిగినది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ ఏఎమ్ఆర్ అవగాహన వారోత్సవాలు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన దేశవ్యాప్త ఆరోగ్య కార్యక్రమం అన్నారు. దేశం అంతటా మహిళలు మరియు పిల్లల అరోగ్యంతో బాటు పోషకాహారాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించిందని, మరియు మహిళల యొక్క ఆరోగ్యం కీలక పాత్రను తెలియ జేస్తుందని అన్నారు.

ఇందులో మహిళలు, యుక్తవయస్సు బాలికలు మరియు పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత,వ్యాధి నిరోధకశక్తిని పెంపొందించుట, పోషకాహారం మరియు పరిశుభ్రతపై ఆరోగ్య కౌన్సెలింగ్ మరియు అవగాహన సెషన్లను నిర్వహించడం,రోగనిరోధకత మరియు పిల్లల ఆరోగ్య కవరేజీని బలోపేతం చేయడం, దేశవ్యాప్తంగా సమగ్ర ఆరోగ్య సేవలను పొందేలా చూసుకోవడం, యాంటీబయాటిక్ మందులు మరియు యాంటీ మైక్రోబయాలజీ వాడకం తగ్గించుట అనే వాటిపై శ్రద్ధ వహించాలన్నారు.ఇందులో మునిసిపల్ కమీషనర్ తో బాటు మున్సిపల్ మేనేజర్ %వీ% ఖాదర్ మొహిద్దీన్, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులు యుగంధర్,ఆర్.ఎమ్.ఓ లత మరియు సిబ్బంది,సచివాలయ సిబ్బంది,పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతకు కూటమి ప్రభుత్వంలో పెద్దపీట

- బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో అగ్నిమాపక కేంద్ర నిర్మాణానికి శంఖుస్థాపన.
- అగ్ని ప్రమాదాలే కాదు, ప్రకృతి వైపరీత్యాల లాంటి అత్యవసర సమయాల్లోనూ ఫైర్ సిబ్బంది చాలా అవసరం.
- ఫైర్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు.
- అగ్నిమాపక కేంద్ర నిర్మాణం బుచ్చి పట్టణ వాసుల 12 ఏళ్ళ కల.
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.






**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 19**
ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న ఏకైక లక్ష్యంతో చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో నిర్మిస్తున్న అగ్నిమాపక కేంద్రానికి ఆమె శంఖుస్థాపన చేశారు. బుచ్చి పట్టణ వాసులకు చిరకాల స్వప్నంగా వున్న ఫైర్ స్టేషన్ నిర్మాణానికి నిధులు సాధించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారిని స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. శంఖుస్థాపన కార్యక్రమ అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో ఫైర్ స్టేషన్ నిర్మాణానికి 2 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో దురదృష్టవశాత్తు ఎక్కడైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే నెల్లూరు నుంచి ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకునే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోయేదన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో అగ్నిమాపక కేంద్రం నిర్మించడంతో కోవూరు నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.
ప్రజల ప్రాణ, ఆస్థి భద్రతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేవలం అగ్ని ప్రమాదాలకే కాకుండా వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల లాంటి అత్యవసర సమయాల్లో ఫైర్ సిబ్బంది సేవలు చాలా అవసరమన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు. ప్రజల అవసరాలు గుర్తించి సదుపాయాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇటీవలే గ్రేడ్ - 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన బుచ్చి పట్టణానికి పూర్తి స్థాయిలో వసతులు సమకూర్చే కృషిలో భాగంగానే ఫైర్ స్టేషన్ నిర్మిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. ఫైర్ స్టేషన్ నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ కమీషనర్ డి బాలకృష్ణ, ఫైర్ స్టేషన్ అధికారి వాకా శ్రీనివాసులు రెడ్డి, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బుచ్చి మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లతో పాటు టిడిపి రూరల్ మరియు అర్బన్ అధ్యక్షులు బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసరావు, టిడిపి మండల గౌరవ అధ్యక్షులు టంగుటూరి మల్లారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఎంవి శేషయ్య, సాగునీటి సంఘ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, బిజెపి, జనసేన నాయకులతో పాటు బుచ్చిరెడ్డి పాళెం టిడిపి యూనిట్, క్లస్టర్ మరియు బూత్ కమిటి కన్వీనర్లు పాల్గొన్నారు.

## డిజిటల్ నర్వ్ విధులపై ఆరోగ్య సిబ్బందికి శిక్షణ



**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 19,**డిజిటల్ నర్వ్ విధులపై ఆరోగ్య సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించినట్లు గంగవరం ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు శ్రీనివాసులు తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ..జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి ఆధ్వర్యంలో డిజిటల్ నర్వ్ సెంటర్ చిత్తూరు జిల్లాలో త్వరలో ప్రారంభం కానున్నందున బుధవారం పలమనేరు డివిజన్లోని ఎంఎల్ హెచ్పి లకు మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల నందు కంప్యూటర్ సిస్టం మెయింటెనెన్స్ పై మరియు చేయవలసిన విధులపై శిక్షణ ఇచ్చారన్నారు.ఈ డిజిటల్ నర్వ్ సెంటర్ ప్రారంభంతో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు గుండె వ్యాధులు, క్యాన్సర్లు,థైరాయిడ్ బిపి,షుగర్ లాంటి వాటికి మరియు గర్భిణీ స్త్రీలకు,బాలికలకు,చిన్న పిల్లలు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలపై, వయసు పైబడిన వారు ఎదుర్కొనే సమస్యలపై, అంటువ్యాధులపై ఎప్పటికప్పుడు కాల్ సెంటర్ ద్వారా ప్రజలకు నాణ్యమైన ఉచిత ఆరోగ్య సేవలను అందించ బడుతుందన్నారు.ఈ సెంటర్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని,ప్రజలు అలాగే అనారోగ్యం బారిన పడినవారు ఈ సెంటర్ లో చికిత్స తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఎంఓ డాక్టర్ ప్రవీణ,హెల్త్ సూపర్ వైజర్ జ్యోతీశ్వర్,మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## గంగవరం మండలాన్ని మోడల్ మండలంగా తీర్చిదిద్దుదాం!



**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 19,**గంగవరం మండలాన్ని మోడల్ మండలంగా తీర్చిదిద్దుదామని మండల ఏపిఎమ్ మీరభాయ్ అన్నారు. బుధవారం మండల సమాఖ్య ప్రతినిధులకు మూడురోజుల మండల లెవల్ ఫెడరేషన్ శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇందులో మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో ఆదర్శవంతమైన సంఘాలు,ఆదర్శవంతమైన గ్రామ సంఘాలు అలాగే ఆదర్శవంతమైన మండలంగా తీర్చిదిద్దుకోవడంపై శిక్షణ జరిగింది. రెండవరోజు గ్రామ సంఘాల ప్రతినిధులకు 8 అంశాలు అనగా.. ఆరోగ్యం,విద్య,వ్యవసాయము,సామాజిక భద్రత,ఆస్తుల సృష్టి,పరివర్తనలో మార్పు,సుస్థిర జీవనోపాధులు,సామర్థ్యముల పెంపు వంటి వాటిపై ముందుకు వెళ్లిప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. తద్వారా గ్రామాల్లో కుటుంబాల జీవన విధానంలో సరికొత్త మార్పులు తీసుకుని రావడానికి దోహదపడుతుందని శిబిరంలో ఆమె వివరించారు. కార్యక్రమంలో గ్రామ సంఘం ప్రతినిధులు ఆశ,చంద్రబాబు,ఉమ మరియు సంఘమిత్రాలు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకొన్న కూటమి ప్రభుత్వం


### ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి స్పష్టం



**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 19,**రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, ఎటువంటి ఆదాయం లేకున్నా అన్నదాతలకు ఇచ్చిన మాటకు కట్టుబడి రైతన్నలను కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటున్నదని శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో బుధవారం జరిగిన అన్నదాత సుఖీభవ రెండో విడత పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేపట్టి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం వ్యవసాయ శాఖా అధికారులు కార్యక్రమ ఉద్దేశ్యాన్ని వివరించగా పలువురు వక్తలు ప్రసంగించారు.తదనంతరం ప్రధాని నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం నియోజకవర్గంలోని పలమనేరు మండలానికి చెందిన 5478 మంది రైతులకు రూ 3.53 కోట్లు,బైరెడ్డిపల్లి మండలంలోని 7983 మంది రైతులకు రూ. 5.26 కోట్లు, పెద్దపంజాణిలో 7553 మంది రైతులకు రూ. 5.06 కోట్లు,వి.కోటకు గాను 9903 మందికి రూ 6.59 కోట్లు, గంగవరం మండలానికి సంబందించి 7451 మంది రైతులకు గాను 5.37 కోట్లకు చెందిన మొత్తం రూ.25.83 కోట్ల చెక్కును ఆయన రైతులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
ఈ రోజు రైతన్నల ఖాతాలో నగదు జమ కావడం ఆనందించదగ్గ విషయమన్నారు.
కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి రైతులను అన్ని విధాలా ఆదుకుంటున్నా మన్నారు.తమది రైతు ప్రభుత్వమని చెప్పుకొనే వైకాపా గత ఐదేళ్లలో రైతులకు చేసిందేమి లేదని పేర్కొన్నారు.నాటి వైకాపా రైతన్నలకు ఎసరు పెట్టే కార్యక్రమాలు చేసిందే తప్పా,రైతులకు మూర డ్రిప్ పైప్ ఇచ్చి ఆదుకున్న దాఖలాలు లేదని విమర్శించారు.
రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు అన్నదాత సుఖీభవ సొమ్ములు వేయడమే గాక నేడు సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు, యంత్రపరికరాలు అందించి వారికి చేయూతనిస్తూ ఈ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.వీటితో పాటు రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం,పరిహారం అందిస్తూ రైతుల సంక్షేమం మరియు అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు.ఇలాంటి కూటమి ప్రభుత్వాన్ని రైతులు ఆదరించాలని కోరారు.ఈకార్యక్రమంలో బాలాజీ కోపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి. బాలాజీ,టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్,సోమశేఖర్ గౌడ్, ఆనంద్ మరియు నాయకులు సుబ్రహ్మణ్యం గౌడ్, ఖాజా,నాగరాజులతో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దిలీప్ కుమార్,సింగిల్ విండో అధ్యక్షులు,కౌన్సిలర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు,అగ్రికల్చర్ ఆఫీసర్లు సంధ్యా, రఖీభా,హేమలత, అప్పోజీ,గీతాకుమారి, సిరికల్చర్ ఆఫీసర్ ఫిరోజ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు విడుదల

### చంద్రన్న పాలనలో ప్రతి రైతు చెంతకు సంక్షేమం రైతులందరూ సంతోషం






**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 19 :**అన్నదాత సుఖీభవ - %ఎవీ% కిసాన్ 2వ విడత కార్యక్రమం లో భాగంగా ఏర్పేడు మండలం ఏర్పేడు నందు రైతులతో సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల.శ్రీకాళహస్తి నియోజకవర్గం లో అన్నదాత సుఖీభవ ద్వారా 22 వేల 552 కుటుంభాలకు 18 కోట్ల 64 లక్షల రూపాయల చెక్కు అందించిన బొజ్జల సుధీర్ రెడ్డి .
కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా సూపర్ 6 పథకాలలో ఒక్కోక్కటి అమలు చేస్తుందన్న ఎమ్మెల్యే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు 20 వేలు అందిస్తామని చెప్పాము.
మొదటి విడత లో భాగంగా 7000 వేల రూపాయలు ప్రతి రైతు ఖాతాలో జమ చేసాం. ఈ రోజు రెండో విడత లో భాగంగా రాష్ట్ర ప్రభుతం 5000 వేలు, కేంద్ర ప్రభుత్వం 2000 వేలు రూపాయలు జమ చేస్తుంది.
చెప్పున మాట ప్రకారం ఒక్కో పథకం అమలు చేస్తున్నాం అన్నారు.గత ప్రభుత్వం లాగ మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని తెలిపిన ఎమ్మెల్యే .ఈ కార్యక్రమం లో అధికారులు, నాయకులు కార్యకర్తలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు

## వెంకటపాలెం (రాజధాని ప్రాంతం) గ్రామంలోని టీటీడీ దేవస్థానానికి ముఖ్యమంత్రి పర్యటన..




**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 19.**తుళ్లూరు మండలం వెంకటపాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్మించబోయే రెండవ ప్రాకార నిర్మాణానికి సంబంధించి ఈ నెల 27.11.2025న జరగనున్న భూమి పూజ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నిర్వహించబడుతుంది.
దీనికి సంబంధించి చేపట్టవలసిన భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లపై సమన్వయ సమావేశం ఈ రోజు (19.11.2025) ఉదయం 10:30 గంటలకు ఆలయ ప్రాంగణంలో టిటిడి జేఈఓ వీరబ్రహ్మం, నేతృత్వంలో నిర్వహించబడింది.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, , ఎస్ ఎస్ జి ఎస్పీ భద్రయ్య , ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ , ఎస్పీ , టీటీడీ సీఈఓ , ఎస్ ఎస్ జి ఎస్పీ ఆలయ ప్రాంగణంలో పర్యటించి, భూమి పూజకు ఏర్పాటుచేసే ప్రదేశాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.
భద్రతా ఏర్పాట్లు, కార్యక్రమానికి సంబంధించిన సభా వేదిక, వీవీఐపీలు%-%వీఐపీలు%-%భక్తుల కోసం కల్పించవలసిన సదుపాయాలు, రాకపోకలు మరియు వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, భక్తుల సంఖ్య, స్వామి వారి దర్శన ఏర్పాట్లు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.భూమి పూజ కార్యక్రమం ప్రశాంతంగా, శ్రద్ధాభక్తి వాతావరణంలో, ఎటువంటి అంతరాయాలు లేకుండా సవ్యంగా సాగేందుకు పోలీసు శాఖతో సిద్ధంగా ఉన్నదని, ఇతర శాఖలతో కలసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు.ఈ సమన్వయ సమావేశానికి టీటీడీ, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, అగ్నిమాపక, సి ఆర్ డి ఏ , రోడ్లు%-%భవనాలు తదితర అనేక శాఖల అధికారులు హాజరయ్యారు.కార్యక్రమంలో కలెక్టర్ , ఎస్పీ తో పాటు జిల్లా ఎస్బీ డిఎస్పీ జి. శ్రీనివాసులు, తుళ్లూరు డిఎస్పీ మురళీ కృష్ణ , ఎస్బీ సీఐలైన అలహరి శ్రీనివాస్, శ్రీహరి , తుళ్లూరు సీఐ కొంకా శ్రీనివాస్ , తుళ్లూరు ట్రాఫిక్ సీఐ కోటేశ్వరరావు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వాడకం ఆరోగ్యనికి హానికరం బాపట్ల పట్టణ సీఐ రాంబాబు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్19**బాపట్ల పట్టణ సిఐ. రాంబాబు మరియు బాపట్ల శక్తి సబ్ డివిజన్ టీం, శక్తి యాప్ అవగాహన కార్యక్రమం నుబుధవారం బాపట్ల పట్టణం శ్రీ సరస్వతి గర్ల్స్ హై స్కూల్ నందు నిర్వహించినారు. ఈ సందర్బంగా బాపట్ల పట్టణ సిఐ రాంబాబు విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ మరియు క్రమశిక్షణ సమాజం పట్ల ఏ విధంగా అప్రమత్తంగా మెలగాలి అనే అంశాల పట్ల, విద్యార్థులకు భవిష్యత్తు పట్ల మోటివేషన్ ఇచ్చి, సమాజ శ్రేయస్సు కు విద్యార్థి దశలో ఏ విధంగా మెలగాలి విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరాలంటే ఏ విధమైన విద్య నభ్యసించాలి, అభివృద్ధి చెందాలి, అనే అంశాలు మరియు డ్రగ్స్ వాడటం ఏ విధంగా ఆరోగ్యానికి,సమాజానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి, మొదలగు అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది

## అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్:



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 19**జిల్లాలోచేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆయాశాఖల జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో బుధవారం ఆయన సమీక్షించారు. అభివృద్ధిలో బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ చెప్పారు. అలసత్వం ప్రదర్శించరాదన్నారు. వాడరేవు-చిలకలూరిపేట 167 ఏ జాతీయ రహదారి నిర్మాణం వేగంగా పూర్తి చేయాలన్నారు. చీరాల వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తయితే రహదారి నిర్మాణం ముగుస్తుందని గుత్తేదారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇందు కొరకు సికింద్రాబాద్ లోని రైల్వే చీఫ్ ఇంజినీర్ తో ఫోన్లో మాట్లాడారు. బ్రిడ్జి త్వరగా నిర్మించాలన్నారు. గుంటూరు-నిజాంపట్నం జాతీయ రహదారి పనులు త్వరగా చేపట్టాలన్నారు. నిడుబ్రోలు నుంచి చందోలు వరకు రూ.8 కోట్లతో 4.6 కిలోమీటర్లు నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రహదారి త్వరగా పూర్తి చేయాలన్నారు. రేపల్లె-నిజాంపట్నం, చందోలు-నిజాంపట్నం రహదారి విస్తరణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. గుంటూరు నుంచి బాపట్ల వరకు నాలుగు వరుసల రహదారి నిడుబ్రోలు మీదుగా బైపాస్ ఉండేలా ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్వదేశీ దర్శన్ కింద సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సూర్యలంక నగరవనం వద్ద బోట్ ల పార్కింగ్ ఏర్పాటుకు అటవీ శాఖ అనుమతులను పరిశీలించాలన్నారు. పర్యాటకరంగంగా బాపట్లను అభివృద్ధి చేయడానికి అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జల వనరుల శాఖ కాల్వను రూ.11 కోట్లతో అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. పర్యాటకుల సంఖ్య మరింత పెరగడానికి చర్యలు తీసుకోవాలన్నారు. నిజాంపట్నం ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి కాకపోవడంపై ఆరా తీశారు. పనులు నిలిచి పోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ ఏడి గాలి దేవుడు, ఆర్ అండ్ బి డి అరుణకుమారి, జలవనరుల శాఖ డీఈలు, పర్యటక శాఖ డీఈలు, తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణం లో 2వ విడత అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ కార్యక్రమం

- జిల్లాకు చెందిన 1,54,908 రైతు కుటుంబాలకు రూ.7,000 చొప్పున రూ.104.15 కోట్ల నగదు జమ చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ రెండు విడతలు కలిపి జిల్లాలో రూ.211 కోట్లు జమలి
- రైతులకు అవసరమైన మేర యూరియా విడతల వారీగా అందిస్తాం . . రైతులు ఆందోళన చెందవద్దు
- పంట రుణాల కింద ఖరీఫ్ సీజన్ లో రూ.6,300 కోట్లు ఇచ్చాం. . రాబోయే రబీ సీజన్ కు రూ.4,360 కోట్లు అందిస్తున్నాం
- :జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్




**నాయుడుపేట, పెన్ పవర్, నవంబర్ 19** పండుగ వాతావరణంలో జిల్లాలో అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ 2వ విడత కార్యక్రమంలో 1,54,908 రైతు కుటుంబాలకు రూ.7,000 చొప్పున రూ.104.15 కోట్ల నగదు రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు.

బుధవారం నాయుడుపేటలోని శ్రీనివాసా కళ్యాణ మండపంలో అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ 2వ విడత నగదు జమ చేసే కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తో కలసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ కార్యక్రమం ద్వారా రూ.20 వేల ఆర్థిక సహాయం ను రైతుల ఖాతాలకు మూడు విడతల్లో జమ చేసే కార్యక్రమం చేపట్టిందని, ఇందులో భాగంగా మొదటి విడతగా ఖరీఫ్ సీజన్ లో రూ.7,000 లను ఆగష్టు 2025న జమ చేసిందని తెలిపారు. జిల్లాలో 2వ విడతగా 1,54,908 రైతు కుటుంబాలకు రూ.7,000 చొప్పున రూ.104.15 కోట్ల నగదు రైతుల ఖాతాలకు జమ చేస్తున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా, కమలాపురం నియోజకవర్గం నుండి లాంఛనంగా ప్రారంభించారన్నారు. అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ కింద రెండు విడతలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులైన రైతుల ఖాతాలకు రూ.14 వేలు జమ చేస్తున్నదని, జిల్లాలో రెండు విడతలు కలిపి రూ.211 కోట్లు రైతుల ఖాతాలకు జమ చేశామన్నారు. మూడవ విడతగా మిగిలిన రూ.6 వేల ను సంక్రాంతి తరువాత జమ చేయడం జరుగుతుందన్నారు. నగదు జమ కాని వారు ఆందోళన చెందనవసరం లేదని, బ్యాంక్ ఖాతాలు, భూ యజమాని పేరు మార్పు సమస్యల కారణంగా నగదు జమ కాకపోయి ఉండవచ్చునని, లబ్ధిదారులు వీటిని సరిచూసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నా రైతుల సంక్షేమమే ధ్యేయంగా అన్నదాతలకు రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నదన్నారు. రైతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చిందని, ఇందులో భాగంగా జిల్లాలో ఎటువంటి సమస్య లేకుండా ప్రతి రైతుకు ఎకరాకు మూడు బస్తాల చొప్పున యూరియా అందిస్తున్నామన్నారు. జిల్లాలో 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ లక్ష్యానికి గానూ 12.5 వేల మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామని, రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ షాపులలో మిగిలిన 7.5 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇంకా అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి రైతుకు యూరియా సరఫరా చేసే భాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ప్రతి రెండు వారాలకు ఒకసారి రైతులకు పంపిణీ చేయడానికి అవసరమైన యూరియాను ప్రభుత్వం సరఫరా చేస్తున్నదన్నారు. భవిష్యత్తు అవసరాలకు ముందుగానే యూరియా సమీకరించుకోవాలన్న ఆలోచనతో యూరియా సరిపోదన్న ఆందోళన చెందనవసరం లేదన్నారు. నాట్లు వేసే సమయంలో, మొక్కలు నాటిన 30 రోజులకు, కోతకు సిద్ధం గా ఉన్న కొన్ని రోజుల ముందు ఇలా యూరియా సరఫరా చేస్తామన్నారు. మందుల పిచ్చికారీ చేయడానికి రోజు కూలీ సుమారు రూ.600 నుండి రూ.800 ఖర్చు అవుతుందని, దీని ద్వారా ఒక రోజు గరిష్టంగా 6 ఎకరాలకు మందులు పిచ్చికారీ చేసుకోగలరన్నారు. డ్రోన్ ల వినియోగం ద్వారా ఎకరాకు రూ.350 చెల్లిస్తే సరిపోతుందని, రోజుకు సుమారు 30 ఎకరాలకు మందులు పిచ్చికారీ చేయవచ్చునని, రైతు నేరుగా మందులు చల్లడం ఉండదు కావున వారిని ఆరోగ్యం కాపాడుకోగలుగుతారన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా తిరుపతి జిల్లాలో డ్రోన్ లను రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎండాకాలంలో తగినంత పచ్చిరొట్టె పంపిణీ చేశాము, తద్వారా భూసారం పెరిగిందని, అవసరమైన ఎరువులను పంపిణీ చేశామన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో తగినంత వర్షపాతం నమోదైందని, జిల్లా వ్యాప్తంగా చెరువులు నీటితో కళకళడుతున్నాయని, కండలేరులో వచ్చే సంవత్సరానికి అవసరమైన నీరు ఉందని, రైతులు ఎవరూ కంగారూ పడవద్దన్నారు. కనీసం రెండు పంటలు వరి పండించుకోవచ్చునన్నారు. చెరువులు తెగకుండా చెరువుకట్టలకు అవసరమైన మరమత్తులు చేయడం జరిగిందన్నారు. ప్రత్యేకించి నాయుడుపేట నియోజకవర్గంలో చెరువులు తెగే పరిస్థితి లేదన్నారు. 750 మంది రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించామని, ఇంకా అవసరమైతే పనిముట్లు, యంత్ర పరికరాలు అందిస్తామన్నారు. పంట రుణాల కింద ఖరీఫ్ సీజన్ లో రూ.6,300 కోట్లు ఇప్పటికే ఇవ్వడం జరిగిందని, రాబోయే రబీ సీజన్ కు రూ.4,360 కోట్లు అందిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో సూళూరుపేట ఆర్డిఓ కిరణ్మయి, నాయుడుపేట అగ్రికల్చర్ కమిటీ చైర్మన్ ప్రవీణ్, సూళ్లూరుపేట అగ్రికల్చర్ కమిటీ చైర్మన్ రమేష్, బెస్త కార్పొరేషన్ చైర్మన్, చిల్లకూరు సొసైటీ చైర్మన్ కె.వి నాయుడు, అగ్రికల్చర్ జెడి ప్రసాదరావు, నాయుడుపేట అగ్రికల్చర్ ఏడి నాగార్జునసాగర్, డిపిఎం షణ్ముగం, సూళ్లూరుపేట, నాయుడుపేట అగ్రికల్చర్ అధికారులు వీఏవోలు,స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ పార్క్ నిర్వహణ మెరుగ్గా ఉండాలి..కమిషనర్ పులి శ్రీనివాసులు..




**???పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 19.**
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ముఖ్యమైన గాంధీ పార్క్ నిర్వహణ మెరుగ్గా ఉండాలని, పార్క్ లో స్కేటింగ్ రింగ్, టాయ్ ట్రైన్ వినియోగంలోకి తీసుకురావాలని కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ గాంధీ పార్క్ ని, స్తంభాల గరువు, తారకరామ నగర్, సుగాలీ కాలనీ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గాంధీ పార్క్ నిర్వహణ మెరుగ్గా ఉండేలా చూడాలని, మొక్కల ట్రిమ్మింగ్, లాన్ కటింగ్ ఎప్పటికప్పుడు జరగాలన్నారు. మొక్కలకు నీరు సక్రమంగా అందించాలన్నారు. పార్క్ లో మరమత్తుకు గురైన స్కేటింగ్ రింగ్ ని, టాయ్ ట్రైన్ ని వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులను అలరించేలా చేపల అక్వేరియం ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పరిశీలించి, పనులు జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా అక్కడే ఉండాలన్నారు. ప్రతి పనిని థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ సంస్థ ధ్రువీకరించిన అనంతరమే తను నేరుగా పరిశీలించి, బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పారిశుధ్య పనులు మైక్రో ప్యాకెట్స్ వారీగా పిన్ పాయింట్ గా జరగాలన్నారు.

పర్యటనలో డిఈఈలు రమేష్ బాబు, హనీఫ్, కార్పొరేటర్ పి.సమత, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో ఉన్న ఆనందం మరెందులో ఉండదు...

### విద్యుత్ ప్రమాదం జరగడం చాలా బాధాకరం..

### బాజీ బేగ్ కుటుంబాన్ని పరామర్శించి 20వేల ఆర్థిక సాయం..

### టిడిపి నాయకులు సయ్యద్ నిజామ్..



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 19**సేవే మార్గం, సేవే లక్ష్యం గా పేదలకు అండగా భరోసా కలిపిస్తున్న సయ్యద్ నిజామ్ నిరుపేదలకు సాయం చేయటమే తన జీవిత ధ్యేయంగా పనిచేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. చందోలు గ్రామస్తుడు, టీడీపీ యువ నాయకుడు నిజామ్. సేవలను ప్రాంత ప్రజలు కొనియాడారు.. ఆదివారం జుల్ఫా లాంఫాలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన బాజీ బేగ్ పూరిల్లు పూర్తిగా దగ్ధం అయింది. ఈ ప్రమాదంలో అతను కట్టుకున్న బట్టలు తప్ప ఉన్నవన్నీ విద్యుత్ ఘాతానికి ఆహుతి అయ్యాయి. అయ్యా భగవంతుడా నాకు ఎవరు దిక్కు అనే లోపు దేవుడు మనిషి రూపంలో వస్తాడని తెలియక బాధితుడు బోరున విలపించాడు.. ఉండడానికి గూడు తినడానికి కూడు లేక అనేక అవస్థలు పడుతున్న బాజీ కుటుంబానికి అండగా నేనున్నానని చందోలు గ్రామవాసి సయ్యద్ నిజామ్ భరోసా ఇచ్చారు.తన దృష్టికి ఈ ఘటన తెలిసిన వెంటనే హుటావుటున బాజీ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లి అతనికి 20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీ ఎన్నో సంవత్సరం నుంచి మా ప్రాంతంలో కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడానికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని అందులో భాగంగానే విద్యుత్ ప్రమాదానికి పూర్తిగా ఇల్లు కాలిపోవడం చాలా దురదృష్టకరమని, అతని కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అతని కుటుంబానికి 20,000 ఆర్థిక సాయం చేశారని తెలిపారు..ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు షేక్ బాజి, అమీరా, సలీం, అన్వర్ బేగ్, గౌస్ బేగ్, జాకీర్, తాజూ, తదితరులు పాల్గొన్నారు.

## బగళాముఖీ ఆలయానికి ఐ ఎస్ ఓ ఇంటర్నేషనల్ అవార్డు




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 19** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శక్తి క్షేత్రాలలో ప్రఖ్యాతిగాంచిన బగలాముఖి అమ్మవారి ఆలయానికి ఇంటర్నేషనల్ ఐఎస్ఓ 9001 అవార్డు రావడం బాపట్ల జిల్లాకే తలమానికమని ఈ అవార్డు తన చేతుల మీదుగా ఆలయానికి ఇవ్వటం తన అదృష్టంగా భావిస్తున్నానని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ విలేకరుల సమావేశంలో తెలియపరిచారు ముందుగా వేద స్వస్తితో హైమ్ ఇంటర్నేషనల్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య మాట్లాడుతూ తమ సంస్థ దేశ విదేశాలలో లండన్ ప్రధాన ఆఫీసుగా ప్రాంతీయ కార్యాలయం హైదరాబాదులో ఉన్నదని తమని సంప్రదించినవారి సమస్త వివరాలు తెలుసుకొని విచారణ జరిపి అన్ని విధాల యోగ్యమని తెలిసిన తర్వాతే అవార్డు ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగా చందోలు బగలాముఖి ఆలయం చరిత్ర ప్రసిద్ధిగాంచినదని దేశవ్యాప్తంగా ఆలయానికి విశేష పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని తెలుసుకున్న తర్వాత ఈ సర్టిఫికెట్ ఇస్తున్నామని తెలియపరిచారు. ముందుగా ఆలయ మర్యాదలతో వేద ఆశీస్సులతో తొలుత శాసనసభ్యులు వారిని సత్కరించి వేద స్వస్తితో హైమ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య ని సత్కరించి వారి వద్ద నుండి సర్టిఫికెట్ శాసనసభ్యులు స్వీకరించి ఆలయ ఈవో జి నరసింహమూర్తికి అందజేస్తూ ఆలయానికి ఇంతటి పేరు ప్రఖ్యాతులు వచ్చు విధంగా కృషిచేసినందులకు ఈవోని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా దేవస్థానం పాలకమండలి చైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి, సభ్యులు కేతరాజు పట్టాభి రామారావు వక్కలగడ్డ ప్రసాదు,ఆలయ పూజారులు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియపరిచారు.

## మనిషి తల దించి పుస్తకం చదివితే తలెత్తుకొని జీవించవచ్చు



**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 19,**
మనిషి తల దించి పుస్తకం చదివితే తలెత్తుకొని జీవించవచ్చునని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ వెంకటేసులు మరియు అధ్యాపకులు అన్నారు.ఎస్వీసిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం గ్రంథాలయ వారోత్సవాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశు లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాలయాలకు వెళ్ళి గొప్ప పుస్తకాలను చదవటం అలవాటు చేసుకోవాలన్నారు. గ్రంథాలయాల్లో వివిధ రంగాలకు సంబంధించిన పుస్తకాలు ఉంటాయని వాటిని చదవటం వల్ల విశ్వసనీయ సమాచారాన్ని తెలుసుకోవచ్చని,పుస్తక పఠనం వ్యక్తి యొక్క వికాసానికి తోడ్పడుతుందని ఆయన విద్యార్థులకు సూచించారు. అట్లాగే క్రమం తప్పకుండా గ్రంథాలయాలకు వెళ్ళి ఎవరైతే వెళతారో వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందీశ్వరయ్య మాట్లాడుతూ.. పాదర్ ఆఫ్ లైబ్రరీగా ఎస్.ఆర్. రంగనాథన్ గురించి విశేషంగా విద్యార్థులకు తెలిపారు.విద్యార్థులు తలదించుకొని పుస్తవాన్ని చదివితే తలెత్తుకొని తిరిగ్గా పుస్తవాలు మారుస్తాయని సంచించారు. లైబ్రరీ ఇన్చార్జి డాక్టర్ ఇ.వాసు మాట్లాడుతూ.. ప్రతిరోజు దినపత్రికలు, వార,మాస పత్రికలను సంపాదకీయాలను చదవాలని ఆయన సూచించారు.ఐక్యూఎస్ఎ కో ఆర్డినేటర్ డాక్టర్ బెనజీర్ మాట్లాడుతూ.. చిరిగిన చొక్కా అయినా తొడుక్కోగానీ ఒక మంచి పుస్తకాన్ని'కొనుక్కో అని కందుకూరి వీరేశలింగం పంతులు నిర్వచనాలను మరొక్కసారి విద్యార్థులకు సూచించారు.కార్యక్రమానికి లైబ్రేరియన్ ఎస్. వెంకటసుధ సంచాలకులుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శశికళ మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వరినాట్లు వేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 19.**
చిన్న. సన్నకారు రైతుల కోసం యూరియా కార్డుల విధానాన్ని ప్రవేశపెట్టామని. కౌలు రైతులు. డీకేటి భూముల్లో సాగు చేసే రైతులకు కూడా యూరియా అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. 20 ఏళ్లుగా పూడికతీయని సాగునీటి కాలువలను సిల్ట్‌యరెన్స్ ద్వారా శుభ్రపరిచిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. నీటిపారుదల సౌకర్యాలు మెరుగుపరచడిడం ద్వారా రైతులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు రైతులతో మమేకమై స్వయంగా బురద కయ్యాలో దిగి వరి నాట్లు వేసి రైతులను ఉత్సాహపరిచారు రైతు సమస్యలపై నేరుగా మైదానంలోకి దిగి పరిష్కారాలు చూపే నేతగా ప్రశాంతి రెడ్డి చేస్తున్న సేవలను వారు అభినందించారు రైతు అగ్రగామి. రైతు సంక్షయమే ధ్యేయం అన్నట్టుగా సాగిన ఈ కార్యక్రమం ప్రాంతం మొత్తం ఉత్సాహాన్ని నింపింది ఈ కార్యక్రమంలో నియోజవర్గం వ్యవసాయ అధికారి అనిత మండల వ్యవసాయ అధికారి శ్రీహరి బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మూర్ల సుప్రజా మురళి. బుచ్చి అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఏటూరి శివరామ కృష్ణారెడ్డి ఎంపీపీ శ్రీనివాసులు సర్పంచ్ మన్నేపల్లి మస్తానయ్య టిడిపి మండల అధ్యక్షులు గుత్త శ్రీనివాసులు రూరల్ అధ్యక్షుడు బెజవాడ జగదీష్ నాయకులు పాల్గొన్నారు

## జన సైనికునికి ఆర్థిక సహాయం అందించిన ఎ.ఎం.సి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్



**సూళ్లూరుపేట, పెన్ పవర్, నవంబర్ 19**విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధమై నిరాశ్రయుడైన జనసేన క్రియాశీలక సభ్యుడు బందిలి ప్రభాకర్ కుటుంబ సభ్యులకు నాయుడుపేట ఏఎంసీ చైర్మన్,జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సూళ్లూరుపేట మండలంలోని కేసీఎన్ గుంటలో నివాసం ఉంటున్న బందిలి ప్రభాకర్ ఇల్లు బుధవారం షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది.దీనితో ఇంటిలో ఉన్న నగదు తోపాటు సుమారు15 సవర్ల బంగారు నగలు దగ్ధమయ్యాయి.సమాచారం తెలుసుకున్న నాయుడుపేట ఏఎంసీ చైర్మన్,జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించారు. తక్షణసాయంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దృష్టికి తీసుకుపోయి ప్రభుత్వ పరంగా బాధితులకు సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట జనసేన పార్టీ నాయకులు మేకపోతుల సుభాషిని,పనబాక మునుస్వామి తదితరులు ఉన్నారు.

## జన సైనికునికి ఆర్థిక సహాయం అందించిన ఎ.ఎం.సి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్




**సూళ్లూరుపేట, పెన్ పవర్, నవంబర్ 19**విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధమై నిరాశ్రయుడైన జనసేన క్రియాశీలక సభ్యుడు బందిలి ప్రభాకర్ కుటుంబ సభ్యులకు నాయుడుపేట ఏఎంసీ చైర్మన్,జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సూళ్లూరుపేట మండలంలోని కేసీఎన్ గుంటలో నివాసం ఉంటున్న బందిలి ప్రభాకర్ ఇల్లు బుధవారం షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది.దీనితో ఇంటిలో ఉన్న నగదు తోపాటు సుమారు15 సవర్ల బంగారు నగలు దగ్ధమయ్యాయి.సమాచారం తెలుసుకున్న నాయుడుపేట ఏఎంసీ చైర్మన్,జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించారు. తక్షణసాయంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దృష్టికి తీసుకుపోయి ప్రభుత్వ పరంగా బాధితులకు సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట జనసేన పార్టీ నాయకులు మేకపోతుల సుభాషిని,పనబాక మునుస్వామి తదితరులు ఉన్నారు.


## శంకర్ విలాస్ బ్రిడ్జ్‌పై జరుగుతున్న దుష్ప్రచారం నిరాధారమన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి..



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 19.** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి కార్యకర్తలతో ముఖాముఖి" కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రతి బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కార్యకర్తల అభిప్రాయాలు, సమస్యలు, సూచనలను స్వీకరిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...
ప్రతి బుధవారం రోజున కార్యకర్తలకు అందుబాటులో ఉండి, పార్టీ బలోపేతం కోసం, వారి సమస్యలు తెలుసుకునేందుకు కార్యకర్తలతో ముఖాముఖి" అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే మూడు వారాలుగా ఈ కార్యక్రమం సజావుగా కొనసాగుతుందని, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను, సూచనలను తెలియజేస్తున్నారని చెప్పారు. 33వ డివిజన్‌కు చెందిన యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులతో కూడా ఈ రోజు ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను విన్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శంకర్ విలాస్ బ్రిడ్జ్‌పై జరుగుతున్న దుష్ప్రచారం నిరాధారం. గుంటూరు నగరంలో జరుగుతున్న శంకర్ విలాస్ బ్రిడ్జ్ అభివృద్ధి పనులపై కొంతమంది వ్యక్తులు, రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.
అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు కొంత అసౌకర్యం సహజమని, దాన్ని పెంచి చూపుతూ ప్రజల్లో అపోహలు సృష్టించడం తగదని అన్నారు. కొందరు షాపుల సమస్యలను వైసీపీ నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం భూతద్దంలో పెట్టి పెద్దగా చూపుతున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అభివృద్ధిపైనే ప్రధాన దృష్టి పెట్టి, ప్రజలకు మెరుగైన వసతులు అందించేందుకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పట్టుదలతో ముందుకు తీసుకెళ్తున్న అభివృద్ధి పనులకు అడ్డంకులు కలిగించకూడదని అభిప్రాయపడ్డారు.

## పౌరుషనికి ప్రతీక పల్నాటి ఉత్సవాలు
## పల్నాటి చరిత్ర ఎంతో ఘనమైనది

**కారంపూడి వీరుల ఉత్సవాలలో పాల్గొని అంకాళమ్మ, చెన్నకేశవ, వీరుల దేవాలయాలలో పూజలు నిర్వహించిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి**



పౌరుషనికి ప్రతీక పల్నాటి ఉత్సవాలు అని పల్నాడు చరిత్ర ఎంతో ఘనమైనది అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం పల్నాటి ఉత్సవాలలో భాగంగా మెదటిరోజు ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్నాటి ఆరాధ్య దైవం అంకాళమ్మ, చెన్నకేశవస్వామి వీరుల దేవాలయలలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ వీరులను స్మరించుకుంటూ ఉత్సవాలు చేయడం ప్రపంచంలో రోమ్ దేశంలో జరుగుతాయని ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా కారంపూడిలో ఐదు రోజుల పాటు ఈ ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతాయని అయన అన్నారు. అలనాడు బ్రహ్మానాయుడు సమసమాజ స్థాపన కోసం పాటుపడ్డారని మహాభారతాన్ని తలపించేదే పల్నాటి చరిత్ర అని అయన అన్నారు. అంకాళమ్మ దేవాలయం, చెన్నకేశవస్వామి దేవాలయంలో అధికారులు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వీరుల దేవాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నాటి పల్నాటి యుద్ధ సమయంలో ఆనాటి వీరులు వాడిన కొనతలను పరిశీలించారు. జాతి సమైక్యతకు నిలువెత్తు నిదర్శనమే కారంపూడి వీరారాధన ఉత్సవాలు అని అయన అన్నారు. అనంతరం పల్నాటి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ఎడ్ల పందెల రెండవ రోజు కార్యక్రమన్ని ప్రారంభించి అయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు సాయి వివేకానందరెడ్డి, గురజాల డిఎస్పీ జగదీష్, కారంపూడి తహాసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, ఎంపీడిఓ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కాసిన్య నాయక్ పలువురు అధికారులు, సర్పంచ్ లు, నియోజకవర్గంలోని పలువురు టీడీపీ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సెయింట్ జోన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఫ్రూట్స్ డే వేడుకలు.



పల్నాడు జిల్లా కారంపూడి మండలం స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఫుడ్స్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెవరెండ్ ఫాదర్ మరి అనిల్ కుమార్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యార్థులచే వారి యొక్క విజ్ఞానాన్ని ఆలోచనను మెరుగుబెట్టడం తోడ్పడుతుంది విద్యార్థులు చిన్న వయసులో మేధస్సును పెంపొందిస్తుంది. మా టీచర్లు ఎంతో కృషి చేస్తారు నర్స విద్యార్థి పండ్లు పేర్లును వాటిని గుర్తించడం జరుగుతున్న తెలియపరిచారు. ఫుడ్స్ ఫెస్టివల్లో భాగంగా విద్యార్థులు నృత్య ప్రదర్శన ఇచ్చారు. పండ్లు ఆకారంలో ఉన్న దుస్తులు ధరించి రాంప్ వాక్ చేయడం జరిగింది నర్సరీ విద్యార్థులు ఎల్కేజీ యూకేజీ పాల్గొన్నారు .పండ్లు యొక్క పేరును వాటి యొక్క ఉపయోగాలు వాటి వల్ల వచ్చే పోషక విలువలను విశిష్టను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ సిస్టర్ బినోమ హాజరయ్యారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఆటపాటలతో పోటీలు నిర్వహించి పోటీలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. పోటీలో గెలుపొంది విజేతలకు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ప్రీ ప్రైమరీ

# సహకార బ్యాంకులు రైతులకు అండగా నిలవాలి

- కో ఆపరేటివ్ బ్యాంకింగ్ రంగంలో రాష్టంలోని బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని వవ్వేరు సహకార బ్యాంక్ కు విశిష్ట స్థానం వుంది.
- గత వైసిపి పాలనలో వవ్వేరు బ్యాంక్ నిర్వహణ అస్తవ్యస్తంగా మార్చేశారు.
- 145 కోట్ల 27 లక్షల టర్నోవర్ సాధించిన వవ్వేరు కో ఆపరేటివ్ సిబ్బంది, సభ్యుల కృషి అభినందనీయం.
- సహకార బ్యాంకులను సభ్యులైన రైతులే రక్షించుకోవాలి.
- రైతులకు అవసరమైన గోదాములు, ధాన్యం ఆరబెట్టుకునే కల్లాల నిర్మాణంలో సహకార బ్యాంకులు భాగస్వాములు కావలి.
- 20 ఏళ్లుగా పూడికలు తీయని సాగునీటి కాలువలలో సిల్ట్ క్లియరెన్స్ చేసి అన్నదాతలకు అండగా నిలిచాను.
- గత రబీ సీజన్ లో ధాన్యం సేకరించిన 24 గంటలలో హమాలీ కూలీలతో సహా రైతుల ఖాతాలలో వేసి ఆదుకుంది కూటమి ప్రభుత్వం.
- గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ సారి ఖరీఫ్ సీజన్ లో ధాన్యం ప్రభుత్వమే సేకరించేలా చర్యలు చేపట్టాను.
- ప్రత్యామ్నాయ పంటల గురించి వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి.
- 72 వ అఖిలభారత సహకార వారోత్సవాలలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 19.
ఎరువులు, విత్తనాల సరఫరాతో పాటు రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో సహకార బ్యాంకులు చొరవ చూపి సహకార బ్యాంకులంటే రైతుల బ్యాంకులుగా పేరు తెచ్చుకోవాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంక్ లో నిర్వహించిన 72 వ అఖిలభారత సహకార వారోత్సవాలలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ కో ఆపరేటివ్ బ్యాంకింగ్ రంగంలో రాష్టంలో బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని వవ్వేరు సహకార బ్యాంక్ కు విశిష్ట స్థానం వుందని ప్రశంసించారు. దాదాపు 6 వేల 500 మంది సభ్యులకు సంబంధించిన 1 కోటి 88 లక్షల 67 వేల రూపాయల షేర్ క్యాపిటల్ తో నిర్వహించే వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంక్ 145 కోట్ల 27 లక్షల టర్నోవర్ సాధించడం అభినందనీయమన్నారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి గాను 2 కోట్ల 85 లక్షల నికర ఆదాయం ఆర్జించడం వెనుక వవ్వేరు సహకార బ్యాంక్ సిబ్బంది మరియు సభ్యుల కృషి వుందన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిషత్తులో వవ్వేరు సహకార బ్యాంక్ మరింత అభివృద్ధి సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ధాన్యం ఆరబెట్టుకునే కల్లాలు, నిల్వ చేసుకునే గోదాములు లేక రైతులు నష్టపోతున్నారని రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కల్లాలు, గోదాములు నిర్మించేందుకు సహకార బ్యాంకులు ముందుకు రావాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు సూచించారు. కల్లాలు, గోదాముల నిర్మాణానికి బుచ్చి మండలంలోని మినగల్లు, పెనుబల్లి వద్ద ప్రభుత్వ భూములున్నాయని ప్రజా దర్బార్ సందర్భంగా రైతులు తన దృష్టికి తెచ్చిన విషయాన్ని ఆమె వవ్వేరు, బుచ్చి కో ఆపరేటివ్ అధికారులకు తెలిపారు. అన్నదాతలకు అండగా వుండాలన్న తన లక్ష్య సాధనకు సహకార బ్యాంకులు తమ వంతు సహకారం అందివ్వాలని కోరారు. చిన్న సన్నకారు రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎకరాకు 3 బస్తాల యూరియా అందించేలా యూరియా కార్డుల విధానాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. కౌలు రైతులకు సైతం యూరియా కార్డులు అందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో గత 20 ఏళ్లుగా పూడికలు తీయని సాగునీటి కాలువలలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సిల్ట్ క్లియరెన్స్ చేపట్టిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఈ సందర్భముగా గుర్తు చేశారు. ఎక్కడైనా సాగునీటి కాలువలలో పూడిక సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. గత రబీ సీజన్ లో ధాన్యం సేకరించిన 24 గంటలలో హమాలీ కూలీలతో సహా రైతుల ఖాతాలలో వేసి కూటమి ప్రభుత్వం ఆదుకుందన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తెచ్చి ఈ సారి ఖరీఫ్ సీజన్ లో ధాన్యం ప్రభుత్వమే సేకరించేలా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. ప్రత్యామ్నాయ పంటల గురించి రైతులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు వ్యవసాయ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆపరేటివ్ అధికారి గుర్రప్ప, వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్ పర్సన్ దొడ్ల విజయలక్ష్మి,ఎం బుచ్చి అగ్రికల్చర్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మెన్ ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, సహకార బ్యాంకుల డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

- వినతి పత్రాలు యిచ్చేందుకు బారులు తీరిన ప్రజలు.
- పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలే కోవూరు నియోజకవర్గంలో ప్రధాన సమస్య.
- స్థలం వుండి ఇళ్ళు కట్టుకోవాలంటే సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్, ఇళ్ల స్థలాలు కావాల్సిన వారు విఆర్ఓ వద్ద పేర్లు నమోదు చేసుకోండి.
- ఇళ్ళు, ఇళ్ల పట్టాల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలకు పాల్పడితే సహించను.
- తొలి విడతగా ఈ నెల 25 285 మంది లబ్ధిదారులకు ఇళు ్ళ అందచేయబోతున్నాం.
- నిరు పేదలకు ఇళ్ల కేటాయింపులో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలి.
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం, ఇళ్ళు మంజూరు చేస్తాం.
- టిడిపి నాయకులు వారం రోజుల పాటు పేదలకు ఇంటి స్థలం, ఇళ్ళు మంజూరు కార్యక్రమం కోసం కేటాయించాలి.
- సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో వుండాలి.
- ప్రజా దర్బార్ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 19.**
గ్రామ స్థాయిలో నాయకులు సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. బుచ్చిరెడ్డి పాళెం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆమె ప్రజా దర్బార్ నిర్వహించారు. బుచ్చి పట్టణ మరియు మండల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలకు సంబంధించి ఆమెకు వినతి పత్రాలను అందించారు. పక్కా ఇళ్ళు, ఇళ్ల స్థలాలు కావాలని ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో వినతి పత్రాలు రావడంతో పేదల ఇళ్ల సమస్యలపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు స్పందించారు. గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్న పిఎంఎవై సర్వేలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. ఇంటి స్థలం వుండి ఇళ్ళు కట్టుకోవాలంటే సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్, ఇళ్ల స్థలాలు కావాల్సిన వారు విఆర్ఓ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. బుచ్చి పట్టణ పరిధిలో తొలి విడతగా 285 మంది లబ్ధిదారులకు ఈ నెల 25 న ఇళ్ళు అందిస్తున్నట్టు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. పక్కా ఇళ్ళు, ఇంటి స్థలాల కేటాయింపులో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఎంపికలో అవకతవకలకు పాల్పడితే సహించనని ఆమె అధికారులను హెచ్చరించారు. నిరు పేదలకు ఇళ్ల కేటాయింపులో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం, ఇళ్ళు మంజూరు చేస్తామని ఆమె హామీ యిచ్చారు. సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, విఆర్ఓలు ప్రజలకు అందుబాటులో వుండాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు సూచించారు. కంప్యూటర్లు పని చేయడం లేదని కుంటి సాకులు చెప్పి లబ్ధిదారుల ఎంపికలో జాప్యం జరగకుండా చూడాలని సచివాలయ సిబ్బంది మరియు హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఇంటి స్థలం, ఇళ్ళు మంజూరు ప్రక్రియను మండల తహసీల్దారులు పర్యవేక్షించాలని కోరారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు వారం రోజుల పాటు పేదలకు ఇంటి స్థలం, ఇళ్ళు మంజూరు కార్యక్రమం కోసం కేటాయించాలన్నారు. వివిధ సమస్యలపై అందించే వినతి పత్రాలపై ఆధార్ మరియు మొబైల్ నెంబర్ వేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు అర్జీదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, ఎంపీపీ శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ రూరల్ మరియు అర్బన్ మండల అధ్యక్షులు బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసరావు, టిడిపి మాజీ మండల అధ్యక్షులు మండల టిడిపి గౌరవ అధ్యక్షులు టంగుటూరు మల్లారెడ్డి, మండల బిజెపి, జనసేన నాయకులు టిడిపి యూనిట్, క్లస్టర్ మరియు బూత్ కమిటి కన్వీనర్లు పాల్గొన్నారు.

# మహిళలను గౌరవిద్దాం - సంప్రదాయాలను పాటిద్దాం




పెన్ పవర్, నవంబర్ 19, అద్దంకి: ఈరోజు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన అద్దంకి లోని గ్రంథాలయం లో జరిగిన ఆరవ రోజు మహిళా దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన
కార్యక్రమంలో మహిళలు అన్ని రంగాల నుండి వచ్చిన మహిళలు గ్రంథాలయం పట్ల వారుకున్న అభిరుచి, గ్రంథాలయాలు అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత గురించి మాట్లాడారు . బుధవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు రచయిత్రి, విశ్రాంత భారతీయ స్టేట్ బ్యాంకు ఉద్యోగిని పాలపర్తి జ్యోతిష్మతి అధ్యక్షత వహించినారు. నేడు భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు.
సింగరకొండ ప్రసన్న ఆంజనేయు స్వామి టెంపుల్ పాలకమండలి సభ్యురాలు ధూళిపాల వెంకటరత్నం మాట్లాడుతూ... అద్దంకి పట్టణంలో ఇప్పటివరకు గ్రంథాలయ భవనం లేకపోవడం మన దురదృష్టమని త్వరలోనే మనరాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ గారి చొరవతో నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించుకుంటామని, ఏ రంగంలో రాణించాలన్న చదువే ఆయుధమని ఆమె అన్నారు.
వాసవి వనిత క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ గ్రంధి నాగరాజ కుమారి గారు మాట్లాడుతూ నేడు మహిళలు ప్రతి రంగంలో ముందుకొస్తున్నారని అందుకు పోటీ తత్వమే ముఖ్య కారణమన్నారు. ఇస్రో, రక్షణ రంగాలలాంటి శాఖలలో కూడా పనిచేస్తున్నారంటే ధైర్య సాహసాలలో మాహిళలు ఎవరికీ తక్కువ కాదన్నారు. చదువు పట్ల ఇంకా శ్రద్ధ చూపి రాబోయే రోజుల్లో అన్ని రంగాలలో అవకాశాలను అందిపుచ్చుకోవాలని భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ధైర్య సాహసాలు మహిళలకు ఆదర్శమని అన్నారు. ప్రకాశం బాలికల ఉన్నత పాఠశాల నుండి విద్యార్థినులు పాల్గొనగా వారికి గ్రంథాలయాలు ఉపయోగాలు పై వ్యాసరచన పోటీ పెట్టి విజేతలకు బహుమతులు అందించారు . వారోత్సవాలలో పాల్గొన్న మహిళలు బాలికలు అందరికీ కూడా కార్తీక మాసం సందర్భంగా ప్రతి ఒక్కరికి ఉసిరి, తులసి, నందివర్ధనం మొక్కలను, ప్రోగ్రాం ఆర్గనైజర్, పర్యావరణ ప్రేమికులు మన్నం త్రిమూర్తులు మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి గ్రంథాలయ శాఖ అధికారిని సి హెచ్. వి .యల్ వసుంధర దేవి, మున్సిపల్ కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ, ఎక్స్ కౌన్సిలర్ కాకాని అమృతలక్ష్మి, కొల్లా భువనేశ్వరి, వై వరలక్ష్మి,కాకుమాను అంజలీదేవి, సిహెచ్ అంజలీదేవి,నక్క కెజియా రాణి,చిలుకూరి విజ్ఞాన్ గ్రేసి, బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి లక్ష్యం ఒక్కటే రైతుల ఆదాయం పెంచాలన్నదే

- వ్యవసాయ రంగాన్ని లాభం సాటిగా మార్చడమే ఈ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం
- అన్నదాత సుఖీభవ,పి యం కిషన్ పథకం ద్వారా సాగు చేసిన ప్రతి రైతుకు రూ. 20 వేలు
- గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం రైతులకు ఎక్కువగానే ఎరువులు పంపిణీ చేశాం
- రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నాం
- జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి.






**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 19**బాపట్ల,నవంబర్ 19 : రైతుల ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ముఖ్య ఉద్దేశమని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం బాపట్ల మండలం, ఈస్ట్ బాపట్ల రైతు సేవ కేంద్రం నందు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద రైతులకు రెండో విడత ఆర్థిక సహాయం పంపిణి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తో కలసి జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రైతుల తలసరి ఆదాయం పెంచాలన్నది కూటమి ప్రభుత్వం లక్యంన్నారు. సాగు చేసిన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా ఇప్పటికే రెండు విడతల్లో రూ.14 వేల రూపాయలు అందజేయడం జరిగిందని,మిగిలిన రూ. 6 వేలు ను మూడో విడుదల చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లి ఆదాయాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు. 90 శాతం రాయితీతో బిందు సేద్య పరికరాలను రైతులు అందించడం జరుగుతుంద న్నారు.రాయితీ పై విత్తనాలు, ఎరువులు, యాంత్రికరణ పరికరాలను కూడా సకాలంలో రైతులకు అందజేస్తున్నామని తెలిపారు.రైతులు వ్యవసాయ పొలాల్లో సోలార్ ఏర్పాటు చేసుకుంటే రైతులకు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో కంటే ఎక్కువగానే రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఏ రాష్ట్రంలో లేనటువంటి విధంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులు బ్యాంక్ ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరిగిందని తెలిపారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం కేంద్ర ప్రభుత్వం సౌజన్యంతో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, రెండో విడతగా ఈరోజు గౌరవ ప్రధాన మంత్రి తమిళనాడులో కోయంబత్తూర్ లో ఈ కార్యక్రమాన్ని మొదలుపెడితే, గౌర ముఖ్యమంత్రివర్యులు కడప జిల్లాలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు, ఈ ఇద్దరు దేశాన్ని, రాష్ట్రాన్ని ఒక విజన్ తో ముందుకు తీసుకెళుతున్నటువంటి మహా వ్యక్తులు వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని మనం అందరు కూడా ఇక్కడ లైవ్ చూడబోతున్నామని తెలిపారు. మన జిల్లాకు సంబంధించి 1,60, 441 మంది రైతుల కు రూ. 107 కోట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు, ఈ యొక్క ఆర్థిక సహాయంతో పాటు వివిధ ప్రైమరీ సెక్టార్ వ్యవసాయం,ఉద్యాన,పట్టు, మత్స్య, ఆక్వా కల్చర్,పశుసంవర్ధక అలాగే ఇవన్నీ రంగాల్లో కూడా రైతు లేటెస్ట్ అగ్రిటెక్ నాచురల్ ఫామింగ్ ఫ్యూచర్ టెక్నాలజీస్ ని వాడుకొని తలసరి ఆదాయనే పెంచాలనే ఒక మంచి ఆలోచన తో రైతులు అభివృద్ధి చెందాలన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ రైతులకు మంచి చేయాలన్నదే ఈ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశని తెలిపారు.రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని, ఈ ఒక మంచి పథకంతో రాష్టంలో అర్హులైన రైతుల కు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు.గత ప్రభుత్వం రూ.13.500 ఇస్తే ఈ ప్రభుత్వము రైతులకు మంచి చేయాలన్న ఉద్దేశంతో రూ.20 వేలు పెట్టుబడికి సాయంకు అందజేస్తుంది తెలిపారు. వ్యవసాయం లో టెక్నాలజీని ఉపయోగించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందాలన్నదే ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాల్వలు మరమ్మతులు చెప్పటిందని తెలిపారు. ఎరువులు,విత్తనాలను, వ్యవసాయ యాత్రికరణ పరికరాలు రాయితీ పై అందజేస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు వస్తుందని రైతులు అందరూ కూడా ప్రకృతి వ్యవసాయానికి అలవాటు చేసుకోవాలన్నారు. అంతకుముందు రైతు సేవ కేంద్రం నందు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను మరియు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయం తో అధిక లాభాలు పొందిన రైతులు వారి అనుభవాలను సమావేశంలో వివరించారు.అనంతరం జిల్లాకు సంబంధించి 1,60,441 మందికి సంబంధించి రూ.107 కోట్ల మెగా చెక్కును మంత్రి,ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ రైతులకు అందజేశారు.అనంతరం రైతు సేవ కేంద్రం నందు వరి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి, ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ప్రార ంభించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రాజశేఖర్ బాబు, జయ ప్రకాష్, ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణమ్మ,, డి యం హెచ్ ఓ.డాక్టర్ విజయ మ్మ,ఆర్డీఓ పి.గ్లోరియా,వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# సాగువిధానాల మార్పుతోనే రాష్ట్ర వ్యవసాయరంగానికి.. రైతాంగానికి లబ్ధి : ప్రత్తిపాటి

- ఐదు మంత్రాలతో రాష్ట్ర వ్యవసాయరంగాన్ని లాభాల పట్టిస్తేనే రైతులకు మేలు
- సాగు విధానాలు మార్చి, రైతాంగానికి మేలు చేయాలన్నదే చంద్రబాబు ఆలోచన.
- రైతు సంతోషం కోసమే ఆర్థిక ఇబ్బందుల్ని లక్ష్యపెట్టకుండా ముఖ్యమంత్రి సాగుకు అండగా ఉంటున్నారు
- పీఎం కిసాన్ - అన్నదాతా సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 19:** చిలకలూరిపేట : సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన అన్నదాతా సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రప్రభుత్వ సాయానికి తోడు అదనంగా ఆర్థికసాయం అందిస్తున్నారని, అప్పులు, వడ్డీలు ఇతరత్రా ఇబ్బందులున్నా ఇచ్చిన మాట ప్రకారం అన్నదాతలకు న్యాయం చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం ఆయన చిలకలూరిపేట పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో రైతులు, కూటమినేతలు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించిన పీఎం కిసాన్ %–% అన్నదాతా సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో రైతుల బ్యాంకు ఖాతాలకు నిధులు జమచేశారు. రైతులు అన్నదాతా సుఖీభవ కార్యక్రమాన్ని వీక్షించేలా మార్కెట్ యార్డ్ ఆవరణలో ఎల్ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేయించిన ప్రత్తిపాటి వారితో కలిసి కడప జిల్లా పెండ్లిమర్రిలో ముఖ్యమంత్రి పాల్గొన్న అన్నదాతా సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమాన్ని కాసేపు వీక్షించారు. రెండో విడత అన్నదాతా సుఖీభవ కింద నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 21,669 మంది రైతులకు 14.13 కోట్లు అందించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. సాగువిధానాలు మారితేనే రాష్ట్ర వ్యవసాయరంగం సుదీర్ఘకాలం నిలుస్తుందని, రైతులకు లాభాలు వస్తాయని, ఈ దిశగా ముఖ్యమంత్రి రైతాంగాన్ని సన్నద్ధం చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. దానిలో భాగంగా పంచ (ఐదు) మంత్రాల విధానాన్ని కూటమిప్రభుత్వం రైతాంగానికి పరిచయం చేస్తోందన్నారు.

**ఐదు విధానాలతో అధిక ఆదాయం.. వ్యవసాయరంగ ప్రగతి**

నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, సాగులో సాంకేతికత వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే 5 విధానాల్ని రైతాంగం అమలుచేసినప్పుడే ఆంధ్రప్రదేశ్ రైతన్నలు మంచి లాభాలు పొందుతారని, రాష్ట్ర వ్యవసాయరంగం వేగంగా ప్రగతిబాట పడుతుందని ప్రత్తిపాటి సూచించారు. సాగుతీరు మారాలి.. అన్నదాత బతుకు మారాలన్నదే చంద్రబాబు లక్ష్యమని, అప్పుడే అన్నిరంగాలకు ధీటుగా రాష్ట్ర వ్యవసాయరంగం ఉజ్వలంగా పురోగమిస్తుందన్నారు.


**చంద్రబాబు నాయకత్వం ప్రపంచ దిగ్గజ సంస్థలను ఏపీవైపు చూసేలా చేసింది**


విశాఖ సీఐఐ సమ్మిట్ ద్వారా చంద్రబాబు నాయకత్వం ప్రపంచ దిగ్గజ సంస్థలు, కంపెనీలను రాష్ట్రం వైపు చూసేలా చేసిందన్న ప్రత్తిపాటి, 13 లక్షల కోట్లకు మించిన పెట్టుబడుల ఆకర్షణతో 16లక్షలకు పైగా ఉద్యోగాల కల్పనకు బీజం పడిందన్నారు. ప్రభుత్వం పరిశ్రమలు, సంస్థలతో చేసుకున్న ఒప్పందాల్లో ప్రతి జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వడం, 3 ప్రాంతాల్లో సమానంగా పెట్టుబడులు పెట్టేలా చూడటం జరిగిందన్నారు.

డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం వల్లే రాష్ట్రం వేగంగా ప్రగతి సాధిస్తోందని, ప్రజలు చంద్రబాబు నాయకత్వాన్ని బలంగా విశ్వసించినప్పుడే ఏపీ దేశానికే తలమానికంగా నిలుస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. కూటమి ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉన్నప్పుడే అన్నివర్గాల ప్రజల భవిష్యత్ బాగుంటుం దన్నారు. విషప్రచారంతో కూటమిప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న వైసీపీ, జగన్ ఆలోచనల్ని ప్రజలు నిర్ద్వందంగా తిప్పికొట్టాలని ప్రత్తిపాటి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, నియోజకవర్గ అధ్యక్షులు అంబటి సోంబాబు, కందుల రమణ, ఇనగంటి జగదీష్, కూటమి ముఖ్య నాయకులు, అగ్రికల్చర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యడ్లపాడు పీహెచ్‌సీని లేప్రోసి మరియు క్షయ అధికారి తనిఖీ..

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 19: యడ్లపాడు : పల్నాడు జిల్లా లేప్రోసి మరియు క్షయ వ్యాధుల అధికారి డాక్టర్ మాధవీలత బుధవారం యడ్లపాడుప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నవంబర్ 17 నుండి 30 వరకు జరుగుతున్న ఎల్ సి డి సి కార్యక్రమం (లేప్రోసి వ్యాధిఅనుమానితుల సర్వే) అమలును పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ పి. భరద్వాజ, డాక్టర్ ఎం.ప్రభాకరరావులతో సర్వే ప్రగతిపై వివరాలు తెలుసుకున్నారు. సర్వే ద్వారా గుర్తించిన అనుమానితులను వెంటనే పీహెచ్‌సీ వద్ద పరీక్షించి నిర్ధారణ చేయాలని, ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆమె ఆదేశించారు. తరువాత యడ్లపాడు%–%1 ఉప ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న సర్వే ప్రగతిని పరిశీలించి, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలతో మాట్లాడారు. సర్వే విధానంపై తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.





# లింగరావుపాలెం గ్రామంలో కోతముక్క ఆట పై పోలీసుల దాడి..



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 19:** లింగరావుపాలెం : యడ్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగరావుపాలెం గ్రామంలో జరుగుతున్న కోతముక్క ఆట పై ఎడ్లపాడు పోలీసులు బుధవారం ప్రత్యేక దాడి నిర్వహించారు. ఈ చర్యలో మొత్తం 10 మందిని అదుపులోకి తీసుకుని,వారి వద్ద నుంచి రూ. 10,240 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ టి.శివరామకృష్ణ మాట్లాడుతూ అక్రమ జూదం సహా అన్ని చట్టవిరుద్ధ కార్యకలాపాల నిర్మూలనకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. ఇటువంటి దందాలు ఎప్పటికప్పుడు గుర్తించి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి,తమ ప్రాంతాల్లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని ఎస్ఐ కోరారు.

# ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 23న ఆర్టీసీ కార్మికులకు ఉచిత కంటి వైద్య శిబిరం : ప్రత్తిపాటి

**ఆర్టీసీ సిబ్బందితో పాటు,ప్రజలు కూడా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**కంటి వైద్య శిబిరం గోడపత్రికలు ఆవిష్కరించిన ప్రత్తిపాటి.**




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 19:** చిలకలూరిపేట : ప్రత్తిపాటి ఫౌండేషన్, సామాజిక వేత్త కంచర్ల శ్రీనివాసరావు సంయుక్త సహకారంతో ఆర్టీసీ కార్మికుల కోసం శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్టు మాజీమంత్రి ప్రత్తిపాటి తెలిపారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం గోడపత్రికల్ని కూటమినాయకులతో కలిసి ఆవిష్కరించిన ప్రత్తిపాటివిలేకరులతో మాట్టాడారు.పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో 23వ తేదీన ఆదివారం నాడు ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వహణలో 37వ ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే ప్రత్తిపాటి చెప్పారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ గతంలో ఎన్నోసార్లు శంకర కంటి ఆసుపత్రి యాజమాన్యంతో కలిసి నియోజకవర్గంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించిందని, ఎప్పుడూ 7 నుంచి 10 వేల మంది వైద్య సేవలు పొందేవారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాక్షేమం కోసం నిర్వహించే వైద్య శిబిరాల్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేనిసాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మద్దూరి వీరారెడ్డి , కుర్ర రత్తయ్య, ముద్దననాగేశ్వరరావు, ఆర్టీసీ డీఎం రాంబాబు, టి.యన్.టి.యు.సి నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, బోనం శ్రీనివాసరావు, అద్దంకి వర ప్రసాద్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంతమాగులూరు మండల మాజీ ఉపాధ్యక్షులు చౌదరి బాబుకు మంత్రి రవికుమార్ పరామర్శ




**పెన్ పవర్, నవంబర్ 19, అద్దంకి :** నియోజకవర్గం లోని సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మండల మాజీ ఉపాధ్యక్షలు గొట్టిపాటి చౌదరి బాబు ఇటీవల బైపాస్ శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్‌లోని చౌదరి బాబు నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. మంత్రి రవికుమార్ చౌదరి బాబు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరితగతిన పూర్తి ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. మంత్రి రవికుమార్ వెంట సంతమాగులూరు మాజీ మండల అధ్యక్షులు సన్నెబోయిన ఏడుకొండలు, కుందుర్రు మాజీ సర్పంచ్ ఆడుసుమల్లి శ్రీరామ్మూర్తి, తదితరులు చౌదరి బాబు ను పరామర్శించిన వారిలో వున్నారు.

# అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాలలో రెండో విడత నిధుల విడుదల

**నరసరావుపేట నియోజకవర్గంలో 20,463 మంది రైతుల ఖాతాలో రూ. 13.30 కోట్లు జమ**

**రొంపిచర్ల మార్కెట్ యార్డులో నిర్వహించిన కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు**




**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 19:** ఆంధ్రప్రదేశ్‌లో రైతుల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాలలో 2025–26 సంవత్సరానికి రెండో విడత నిధులు బుధవారం విడుదల చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్‌డీఏ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో 20,463 మంది రైతుల ఖాతాల్లో రూ. 13.30 కోట్ల రూపాయల నిధులు జమ చేశాము అని తెలిపారు. ఈ పథకాలు రైతుల ఆర్థిక భద్రతకు ముఖ్యమైనవని, ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ రెండో విడతలో 46,85,838 మంది రైతులకు ప్రతి ఒక్కరికి రూ.7,000 చొప్పున మొత్తం రూ.3,280 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశారన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం ద్వారా రూ.2,000, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.5,000 చొప్పున అందజేస్తున్నారు. ఈ పథకాలు 2025–26 సంవత్సరానికి మొత్తం రూ.20,000 ప్రతి రైతు కుటుంబానికి అందించేలా రూపొందించబడ్డాయన్నారు. మొదటి విడత (ఆగస్టు 2)లో కూడా రూ.3,135 కోట్లు విడుదల చేసినట్టు అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లాలో ఈ రెండో విడతకు 1,50,000 మంది రైతులు పాత్రధరులు కావడంతో మొత్తం రూ.105 కోట్ల రూపాయలు జమలు అయ్యాయన్నారు. జిల్లాలోని వివిధ మండలాల్లో రైతులు ఈ నిధులతో వ్యవసాయ చేపట్టేందుకు సిద్ధమవుతున్నరు అని తెలిపారు. రైతులు తమ ఖాతాల్లో నిధులు జమైనట్టు చెక్ చేసుకోవాలి అని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు మన దేశ ఆక్సిజన్. వారి సంక్షేమం మన ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రొంపిచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మొండితోక రాణి, టిడిపి నాయకులు మొండితోక రామారావు, స్థానిక రైతు సంఘాల నాయకులు, గ్రామ పంచాయతీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను అభివృద్ధి పనులకు కేటాయించండి..ఎమ్మెల్యే నసీర్..




**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 19.** పట్టణంలోని అభివృద్ధి పనులకు అవసరమైన ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ గుంటూరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులును కోరారు. మంగళవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ ను ఎమ్మెల్యే నసీర్ కలిశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని వేణుగోపాలస్వామి దేవాలయం పరిధిలో, ప్రగతి నగర్, ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో ప్రభుత్వ భూములను రెగ్యులైజేషన్ రెగ్యులేషన్ చేయాలని విన్నవించారు. పీఎంజేవీకే పథకం ద్వారా మైనారిటీల అభ్యున్నతికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఈ భూములు దోహదం చేస్తాయని వెల్లడించారు. ప్రధానంగా మహిళలకు వృత్తి విద్యా కోర్సులు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు భూములు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల రెగ్యులేషన్ ను కౌన్సిల్ లో ఆమోదం తెలియజేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 30 నిరుపేదలకు ఒక వరంగా మారిందని, ఈ క్రమంలో అభివృద్ధి మౌలిక వసతుల కల్పన కూడా ఇందులో భాగమేనని వివరించారు. దీనికి వినతి కమిషనర్ సానుకూలంగా స్పందించారు.
జీవో నెంబర్ 30 ద్వారా వేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన 26.89 సెంట్ల భూ గుంటూరు డ్రైనేజీ పథకానికి నిర్మించేందుకు క్రమబద్ధీకరించాలని కోరారు.

## మైక్రో ప్యాకెట్ ల వారీగా తడి, పొడిగానే వ్యర్థాల సేకరణ..కమిషనర్ పులి శ్రీనివాసులు..

**పెనపవర్, గుంటూరు, నవంబర్, 19.** గుంటూరు నగరంలో మైక్రో ప్యాకెట్ ల వారీగా తడి, పొడిగానే వ్యర్థాల సేకరణ జరగాలని, గురువారం నుండి సచివాలయంలోని కార్యదర్శులందరూ ప్రజలకు అవగాహన కల్గించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్యాదికారులు, కార్యదర్శులకు స్పష్టం చేశారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమవేశ మందిరంలో ప్రజారోగ్య విభాగ అధికారులు, కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వార్డ్ సచివాలయాల వారీగా ప్రతి ఇంటి నుండి చెత్త తడి, పొడిగా సేకరణ జరిగేలా కార్యదర్శులు బాధ్యత వహించాలన్నారు. అలాగే హెూం, క్లస్టర్ కంపోస్ట్ తయారీని ప్రోత్సహించడంలో సచివాలయంలోని కార్యదర్శులందరూ భాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. డివిజన్ల వారీగా వచ్చే వ్యర్థాలను తరలించే ట్రాక్టర్ లను వేయింగ్ మెషిన్ దగ్గర చెక్ చేయాలని, ఎందులోనైనా మెడికల్ వ్యర్థాలు వస్తే సంబందిత ఇన్స్పెక్టర్, కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు తమ ఇళ్లల్లో నిరుపయోగంగా ఉన్న వస్తువులు, బట్టలను రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో వేయవద్దని, స్తానిక వార్డ్ సచివాలయాల్లోని ఆర్ఆర్ఆర్ సెంటర్లలో అందించాలని కోరారు. ఇక నుండి నగరంలో రోడ్ల మీద, ఫుట్ పాత్ ల పై అనధికార మాంస, చేపల విక్రయాలు నిషేధమని, ఎక్కడైనా విక్రయాలు చేస్తే ఇన్స్పెక్టర్ దే భాధ్యత అని స్పష్టం చేశారు. నగరంలో పారిశుధ్య పనులు సమగ్రంగా జరుగుట లేదని పలు పిర్యాదులు అందుతున్నాయని, ప్రజారోగ్య కార్మికుల హాజరు ఉదయం రిజిస్టర్ లో తీసుకోవాలని, విధులు ముగింపు అనంతరం యఫ్.ఆర్.యస్ ద్వారా తీసుకోవాలన్నారు.
సమావేశంలో ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, శానిటరీ సూపర్వైజర్లు సోమశేఖర్, ఐజాక్, రాజేష్, ప్రసాద్, సాంబయ్య, ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ 150 ఐక్యత ర్యాలీ ఎస్ఎస్ఎన్ కళాశాల ప్రాంగణంలో జరిగింది






నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 19: నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కళాశాల ప్రాంగణంలో, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆధ్వర్యంలో సర్దార్ 150 ఐక్యత ర్యాలీ బుధవారం వైభవంగా నిర్వహించబడింది. దేశ సమగ్రతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, దేశభక్తి, బాధ్యతాబోధాలను పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రధాన అతిథిగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీలావు శ్రీకృష్ణ దేవరాయలు పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, సర్దార్ పటేల్ భారతీయ ఏకీకరణలో పోషించిన అపారమైన పాత్రను స్మరించారు. అప్పటి రాజ్యాలను ఒక్కటిగా చేర్చి సమగ్ర భారత్‌ను నిర్మించడంలో ఆయన చూపిన దూరదృష్టి, ధైర్యసాహసాలు యువతకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. దేశం అభివృద్ధి చెందాలంటే యువత చదువుతో పాటు సామాజిక బాధ్యతలను కూడా సమానంగా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు అధ్యక్షులు మక్కెన మల్లికార్జున రావు పాల్గొని, విద్యార్థుల్లో సేవాభావం, సమాజపట్ల నిబద్ధత పెంపొందించుకోవాలని అభిప్రాయపడ్డారు. మన దేశాన్ని మరింత బలంగా నిలబెట్టేది ఐక్యత, అనురక్తి, పరస్పర సహకారమనేది ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ, సమాజంలో శాంతి, సామరస్యం నెలకొనేందుకు ఐక్యత అత్యంత ప్రాధాన్యమైందని పేర్కొన్నారు. సర్దార్ పటేల్ జీవితం యువతకు ఎనలేని ప్రేరణగా నిలుస్తుందని, ఆయన చూపించిన మార్గంలో నడిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాలు, విద్యా సౌకర్యాలు, మహిళా శక్తీకరణ వంటి అంశాల్లో జిల్లా పరిపాలన తీసుకుంటున్న చర్యలను విద్యార్థులకు వివరించారు.
కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. విద్యార్థులు చేతపట్టిన పతాకాలు, నినాదాలు కార్యక్రమానికి మరింత రంగులు అద్దాయి. ర్యాలీ అనంతరం విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. జిల్లాలో ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి, యువతలో దేశభక్తి భావాలను మరింత బలపర్చడానికి ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.

# సచివాలయాలు ఆకస్మికంగా తనిఖీ

## నరసరావుపేట మున్సిపాలిటి కమిషనర్ జస్వంత్ రావు





**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 19:** నరసరావుపేట పట్టణంలోని 11వ, 12వ, మరియు 13వ సచివాలయాలు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందించే సేవల వేగం, నాణ్యత, హాజరు వంటి అంశాలపై దృష్టి సారిస్తూ ఈ తనిఖీలు నిర్వహించారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా చేసిన ఈ ఆకస్మిక పర్యటన సచివాలయాల్లో ఉన్న సిబ్బందిలో క్రమశిక్షణ, బాధ్యతాభావం పెంచే ఉద్దేశ్యంతో చేపట్టినట్లు అధికారులు తెలిపారు. తనిఖీల సందర్భంగా కమిషనర్ ప్రతి సచివాలయంలో సిబ్బంది హాజరు రిజిస్టర్లు, సేవల పుస్తకాలు, ఆరోగ్య–శౌచాలయాల నిర్వహణ, పరిశుభ్రత పనుల పర్యవేక్షణ విధానాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలు, ధృవపత్రాలు, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాల్లో ఎటువంటి ఆలస్యం జరగకూడదని స్పష్టంగా సూచించారు.
సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కారం చూపించాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు సమగ్రంగా చేరేలా సిబ్బంది సమయపాలన, పనితీరు ఎంతో కీలకమని కమిషనర్ పేర్కొన్నారు. కమిషనర్ జస్వంత్ రావు మాట్లాడుతూ, సచివాలయాల ద్వారా ప్రజలకు అందించే సేవల నాణ్యత నేరుగా ప్రజా విశ్వాసాన్ని పెంచుతుందని తెలిపారు. దీనికోసం ప్రతి సచివాలయం శుభ్రత, రికార్డుల నిర్వహణ, కార్యాలయ వాతావరణం వంటి అంశాలలో మెరుగుదల తీసుకురావాలని సూచించారు. ప్రజల సమస్యలు ఆలస్యం కాకుండా పరిష్కరించేందుకు డిజిటల్ రికార్డుల వినియోగం, వేగవంతమైన స్పందన అవసరమని చెప్పారు. తనిఖీల్లో లోపాలు కనిపించిన ప్రాంతాల్లో వెంటనే సరిచేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయ కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణంలోని ఇతర సచివాలయాలపై కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే తమ ముఖ్య లక్ష్యమని కమిషనర్ తెలిపారు.

# నరసరావుపేటలో ఎస్‌బీఐ రుణ వితరణ మహోత్సవం




**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 19:** నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆకాంక్ష మేరకు భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన భారీ రుణ వితరణ కార్యక్రమంలో 5,555 మంది లబ్ధిదారులకు గాను మొత్తం రూ.118 కోట్ల రుణాలను చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. స్థానిక భువనచంద్ర టౌన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్‌బీఐ డీజీఎం సురేష్ ప్రభు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం ప్రకారం ప్రజలందరూ ఆర్థికంగా రుణాలు పొందాలన్నారు. ముఖ్యంగా మహిళలు తమ స్వశక్తిపై వ్యాపారాలు ప్రారంభించి, అభివృద్ధి చెందాలన్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి వ్యక్తిగత షూరిటీ లేకుండానే బ్యాంకుల నుంచి సబ్సిడీ రుణాలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందన్నారు. నరసరావుపేటలోనే రూ.118 కోట్ల రుణాలు పంపిణీ కావడం ఎంతో ఆనందదాయకం. ఈ అవకాశాన్ని ప్రతి మహిళా, ప్రతి యువకుడు సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మరియు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సంయుక్త ఆలోచన మేరకు జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోనూ ఇలాంటి రుణ వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ గతంలో బ్యాంకర్లను సమావేశపరిచి, ప్రజల దగ్గరకు వెళ్లి రుణాలు అందించాలని సూచించాం. ఆ దిశగా ఎమ్మెల్యే అరవింద బాబు అద్భుతంగా సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ అధికారులు వివిధ రకాల రుణ పథకాలకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్‌బీఐ డీజీఎం సురేష్ ప్రభు, రీజినల్ మేనేజర్ పి. రవికుమార్ తదితరులు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

## బాపట్ల ఎమ్మార్వో సలీమాకు అర్జీ అందిస్తున్న సూర్యలంక సముద్ర తీరంలోని దుకాణదారులు..

పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 19
సముద్ర తీరంలోని దుకాణదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ సలీమా హామీ ఇచ్చారు. సూర్యలంక తీరం వద్ద దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న 50 కుటుంబాలను బుధవారం ఖాళీ చేయాలంటూ అడవి పంచాయతీ సిబ్బంది నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో దుకాణదారులు బాపట్ల మండల తహసిల్దార్ సలీమా ను కలసి అర్జీ అందించారు. అభివృద్ధికి అడ్డుపడము నిర్మాణాలు పూర్తయ్యాక దుకాణాల స్థలంలోనే మళ్లీ వాటిని ఏర్పాటు చేసేందుకు అనుమతినివ్వాలంటూ ఎమ్మార్వోను వేడుకున్నారు. దుకాణదారుల అర్జీ స్వీకరించిన ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి మీ సమస్యను ఆర్డిఓ ద్వారా కలెక్టర్కు తెలియజేసి మీకు మేలు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయమై దుకాణదారులు ఎమ్మార్వోకు కృతజ్ఞత తెలిపారు.




Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At Shop No: 9, Bunny Xerox, Rtc Comlex, Kavali, Nellore Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2835" e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965